

• మాటామంతీ..

మొగల్రాజపురంలోని శిఖర పబ్లిక్ స్కూల్లో సాహితీమిత్రుల ఆధ్వర్యంలో ఆదివారం 'ఆంధ్రజ్యోతి' పూర్వ సంపాదకుడు కె.శ్రీనివాస్‌తో మాటామంతీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు సాహితీ మిత్రులతో శ్రీనివాస్ ముఖాముఖి మాట్లాడి పత్రికారంగం, ఎదుర్కొంటున్న సవాళ్లను వివరించారు.





• చల్లపల్లి టు మచిలీపట్నం స్వచ్ఛతా పరుగు


స్వచ్ఛ చల్లపల్లి ఖ్యాతిని అమెరికాలో వ్యాప్తి చేస్తున్న ప్రవాస భారతీయులు, చల్లపల్లికి చెందిన నాదెళ్ల సురేష్ ఆధ్వర్యంలో స్వచ్ఛ చల్లపల్లి పదేళ్ల వేడుకను పురస్కరించుకుని స్వచ్ఛతా పరుగు ఆదివారం నిర్వహించారు. చల్లపల్లి నుంచి మచిలీపట్నం వరకు సాగిన ఈ పరుగుకు విశేష స్పందన లభించింది. 6లో



కార్తీక వన భోజనం

కార్తీక మాసాన్ని పురస్కరించుకుని వన భోజనాల సందడి మొదలైంది నున్న శివారులోని మామిడి తోటల్లో ఆదివారం వనసమారాధనలు విరివిగా జరిగాయి. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి వచ్చి ఉదయం నుంచి సాయంత్రం వరకు పచ్చని చెట్ల మధ్య ఆటపాటలతో ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. 8లో

మచిలీపట్నం పోర్టు నిర్మాణంలో భాగంగా రోడ్డు కం రైలు మార్గాల కోసం భూములిచ్చిన పలువురు రైతుల సహనానికి అధికారులు పరీక్ష పెడుతున్నారు. రెండేళ్ల నుంచి నగదు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయకుండా తిప్పుకొంటున్నారు. భూములు తీసుకునేటప్పుడు అందరికీ పరిహారం ఇస్తామని చెప్పి ఇప్పుడేమో అనేక కారణాలు చెబుతూ కాలయాపన చేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డబ్బులు ఇవ్వకుండానే తమ భూముల్లో రహదారి నిర్మాణం కోసం మెరక చేశారని, దీంతో పంటలు సాగు చేసుకునేందుకు అవకాశం లేకుండా పోయిందని వాపోతున్నారు. అధికారుల పద్ధతి సరికాదని పేర్కొంటున్నారు.



రోడ్డు కం రైలు మార్గం కోసం తీసుకున్న భూములు

ఇదేం పద్ధతి!

మచిలీపట్నం పోర్టు రోడ్డు కం రైల్ మార్గానికి రైతుల నుంచి భూమి సేకరణ

కొందరు రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ.. మరికొందరికి పెండింగ్

రెండేళ్ల నుంచి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ అన్నదాతల ప్రదక్షిణ • భూములు తీసుకునేటప్పుడు ఒక మాట.. తర్వాత మరో మాట అంటూ రైతుల ఆగ్రహం

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : బందరు పోర్టు నిర్మాణంలో భాగంగా రోడ్డు కం రైలు మార్గం నిర్మాణం నిమిత్తం 270 ఎకరాలకుపైగా రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేసింది. మూడు విడతలుగా భూసేకరణ నోటిఫికేషన్లను జారీ చేశారు. కరగ్రహారం నుంచి మేకావానిపాలెం వరకు ముందస్తుగా భూములిచ్చిన రైతులకు అసైన్డ్ భూములకు ఎకరానికి రూ.31.25 లక్షలు చొప్పున, పట్టా భూములకు రూ.45 లక్షలు చొప్పున ధరగా నిర్ణయించారు. కొందరు రైతులకు నగదును కూడా జమచేశారు. మరికొందరు రైతులకు చెందిన పట్టాభూములు, అసైన్డ్‌భూములకు పత్రాలు సక్రమంగా లేవనే కారణంతో నగదు జమచేయలేదు. మంగినపూడిబీచ్ రోడ్డు వెంబడి పోర్టుకు సంబంధించిన పాత శిలాఫలకం వద్ద నుంచి సముద్రం వరకు రహదారిని నిర్మించారు. మంగినపూడి రోడ్డులోని పోర్టు పాత శిలాఫలకం నుంచి పోతేపల్లి వరకు 55 ఎకరాలను రోడ్డు కం రైలుమార్గం కోసం భూమిని కొనుగోలు చేశారు. ఇందులో రైతులకు చెందిన కొంత భూమికి నగదు చెల్లింపులు చేయలేదు. మచిలీపట్నం పోర్టు పనులను 2023 మే 22వ తేదీన అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రారంభించారు. అంతకు పదిరోజుల ముందుగానే భూములిచ్చే రైతులతో రెండు విడతలుగా కలెక్టరేట్‌లో సమావేశాలు నిర్వహించి పోతేపల్లి ప్రాంతంలో రోడ్డు కం రైలు మార్గాలకు భూములిచ్చే రైతులకు ఎకరానికి రూ.45 లక్షలు చొప్పున ధర ఇస్తామని రెవెన్యూ అధికారులు చెప్పారు. కరగ్రహారం, మేకావానిపాలెంలోని భూములు ఇచ్చిన రైతులకు అధిక రేటును పరిగణనలోకి తీసుకోకుండా, తక్కువ ధరను పరిగణనలోకి తీసుకోవడంతో తమ భూములకు తక్కువ ధరను నిర్ణయించారని రైతులు అభ్యంతరం చెప్పారు. పోతేపల్లి ప్రాంతంలోని భూములకు రిజిస్ట్రార్ కార్యాలయంలో ఉన్న భూముల ధరను పరిగణనలోకి తీసుకుని భూమి కొనుగోలు ధరను నిర్ణయించాలని రైతులు పట్టుబట్టారు. దీంతో దిగొచ్చిన రెవెన్యూ అధికారులు ఎకరానికి రూ.45 లక్షలకు బదులుగా రూ.55లక్షలు ఇస్తామని అంగీకరించారు. ఈ ధరకు తమ భూములను ఇచ్చేందుకు రైతులు ముందుకు వచ్చారు. అయితే కొంతమంది రైతులకు చెందిన భూములకు నగదు జమ చేసే సమయంలో భూములకు సంబంధించి పత్రాలు సక్రమంగా లేవని, వెబ్‌ల్యాండ్‌లో కనిపిస్తేనే సవరణలు చేస్తామని చెప్పారు. సాంకేతిక కారణాలు చూపి తమకు నగదు జమ చేయకుండా జాప్యం చేస్తున్నారని రైతులు జేసీ దృష్టికి గతంలో తీసుకువెళ్లారు.

నగదు ఇవ్వాలని మీకోసంలో వినతి

మేకావానిపాలేనికి చెందిన దాసరి వెంకటపూర్ణచంద్రరావు, మేకా కృష్ణమ్మ, మేకా బాపనయ్యతో పాటు మరో ముగ్గురు రైతులు రోడ్డు కం రైలు మార్గం కోసం భూములు ఇచ్చామని.. తమకు నగదు ఇప్పించాలని కోరుతూ ఇటీవల ప్రజాసమస్యల పరిష్కార వేదిక(మీకోసం)కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ అంశాన్ని పరిశీలించి రైతుల ఖాతాల్లో నగదు జమచేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బాలాజీ ఆర్డీవోకు సూచించారు. రైతుల వద్ద ఉన్న అసలు పత్రాలు తీసుకురావాలని ఆర్డీవో కార్యాలయ అధికారులు నోటీసులు జారీచేశారు. ఇప్పటికే మూడు, నాలుగు సార్లు భూములకు సంబంధించిన పత్రాలు ఆర్డీవో కార్యాలయంలో ఇచ్చామని, తాము వెళ్లిన ప్రతిసారి ఈ పత్రాలు కనపడటంలేదని ఆర్డీవో కార్యాలయంలో పనిచేసే అధికారులు చెబుతూ తమను తిప్పుతున్నారే తప్ప, సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం లేదని రైతులు వాపోతున్నారు.

స్పష్టమైన హామీ ఇస్తేనే భూములిచ్చాం

గతంలో పనిచేసిన జేసీ అపరాజిత సింగ్ ఆర్డీవో, తహసీల్దార్, రిజిస్ట్రార్‌లతో రైతుల సమక్షంలో మాట్లాడి భూములిచ్చిన రైతులకు నగదు ఇచ్చేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలపై చర్చించి నగదు ఇస్తామని స్పష్టంగా చెబితేనే తాము భూములు ఇచ్చేందుకు పత్రాలపై సంతకాలు చేశామని రైతులు అంటున్నారు. కలెక్టరేట్‌లోని ల్యాండ్ విభాగం అధికారులు మాత్రం భూమికి సంబంధించిన రికార్డులు, నగదు సిద్ధంగా ఉన్నాయని, మావద్ద పెండింగ్ ఏమీ లేదని చెబుతున్నారని రైతులు అంటున్నారు. కలెక్టరేట్‌లో సక్రమంగా ఉన్న భూమి రికార్డులు ఆర్డీవో కార్యాలయంలో కనపడకపోవడానికి గల కారణాలు ఏమిటో తమకు అర్థం కావడం లేదని రైతులు వాపోతున్నారు. ఆర్డీవో కార్యాలయంలో పనిచేసే ఒక అధికారి తమను ఆర్డీవో వద్దకు వెళ్లనీయడం లేదని ఆరోపిస్తున్నారు. నగదు లేకుండా ఎక్కడి నుంచి మీ బ్యాంకు ఖాతాల్లో నగదు చేయాలని సంబంధిత అధికారి విసుక్కుంటున్నారని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు రోడ్డు కం రైలు మార్గాల కోసం భూములిచ్చిన రైతులకు నగదు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఎల్‌పీఎం గుదిబండ!

వైసీపీ ప్రభుత్వం తెచ్చిన కొత్త విధానంతో రైతులకు అవస్థలు

- తగ్గిపోయిన రిజిస్ట్రేషన్లు.. పడిపోయిన ఆదాయం
- కూటమి ప్రభుత్వం వచ్చినా ఎల్‌పీఎం కొనసాగింపుపై ఆందోళన
- భవిష్యత్తులో కోర్టు కేసులకు ఊతం

శాశ్వత భూహక్కులు కల్పిస్తామన్న పేరుతో వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ పార్శిల్ మేనేజ్‌మెంట్ (ఎల్‌పీఎం) విధానం రైతులకు గుదిబండగా తయారైంది. ఒక భూ యజమానికి ఎన్ని సర్వే నంబర్లలో భూములు ఉన్నా ఒకే ఎల్‌పీఎం పరిధిలోకి వస్తుంది. ఇటువంటి విధానాన్ని ప్రస్తుత ప్రభుత్వం కూడా కొనసాగిస్తుండటం, ఉమ్మడి జిల్లాలో రీ సర్వే సమగ్రంగా జరగకపోవటం, జరిగిన చోట ల్యాండ్ పార్శిల్స్ విస్తీర్ణం ఎక్కువ, తక్కువగా ఉండటం వంటి కారణాల వల్ల రిజిస్ట్రేషన్స్ పరంగా అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. రైతులు ఇబ్బంది పడటంతో పాటు రిజిస్ట్రేషన్ శాఖ భారీగా ఆదాయాన్ని కోల్పోతోంది.
(ఆంధ్రజ్యోతి, విజయవాడ)



ఎల్‌పీఎం వల్ల జరుగుతున్న నష్టాలు ఇవీ..

రామయ్య అనే వ్యక్తి తన 10 ఎకరాల విస్తీర్ణంలో ఐదు ఎకరాల భూమిని సోమయ్య అనే వ్యక్తికి విక్రయించాలనుకున్నాడు. రిజిస్ట్రేషన్ చేసుకుందామని వెళితే వీలు పడటంలేదు. దీనికి కారణం ఎల్‌పీఎం నంబర్ ఆధారిత రిజిస్ట్రేషన్ విధానాన్ని కొనసాగించటం. ఎల్‌పీఎం నంబర్‌లో సబ్ డివిజన్లు జరిగితేనే రామయ్య అమ్మాలనుకుంటున్న ఐదు ఎకరాలకు రిజిస్ట్రేషన్ జరుగుతుంది. సబ్ డివిజన్ చేసుకోవాలంటే 30 రోజుల సమయం పడుతుంది. ప్రభుత్వం మూడు రోజుల్లో చేయాలని నిర్దేశించినా రెవెన్యూ శాఖలో ఇది జరగాలంటే నెల రోజులు కాదు కదా మూడు నెలలు పట్టవచ్చు. దీని వల్ల సదరు రైతు సకాలంలో భూమిని అమ్ముకోలేపోతున్నాడు. ప్రజలకు పరోక్షంగా తీవ్ర ఇబ్బందులు తీసుకువస్తున్న ఈ అంశాన్ని పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

• కృష్ణారావు అనే వ్యక్తి తన ఎల్‌పీఎం నంబర్ 10లోని తన 10 ఎకరాల భూమిలో ఐదు ఎకరాలను బ్యాంకుకు తనఖా పెట్టి రుణం తీసుకోవాలనుకున్నాడు. తీరా తనఖా రిజిస్ట్రేషన్ జరిగితే.. మొత్తం 10 ఎకరాలు బ్యాంకుకు తనఖా అయిపోయింది. గిఫ్ట్ డీడ్‌లు, సేల్ డీడ్లకు సబ్ రిజిస్ట్రార్లు కనీసం సబ్ డివిజన్ చేసుకోమని మిగతా 6లో..

బహిరంగ ప్రకటన

ICICI Bank నమోదిత కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్, చక్లీ సర్కిల్ సమీపాన, ఓల్డ్ పద్రా రోడ్, వడోదర - 390007
కార్పొరేట్ కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి - 400051

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

బంగారు ఆభరణాల సౌలభ్యం నిమిత్తం ICICI బ్యాంక్ లిమిటెడ్ (ICICI బ్యాంక్) నుండి పొందిన (సౌలభ్యం) తమ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు నోటీసు జారీచేయడమైనది. వారు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను నవంబర్ 21, 2024న ఇ-వేలం వేయడానికి మరో తప్పనిసరి అయ్యింది. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే ఖాతాను తొలగించడానికి/ ఇ-వేలం తేదీని మార్పు చేయడానికి ICICI బ్యాంక్‌కు అధికారం ఉంది. వేలం -https://gold.samil.in ఆన్‌లైన్‌లో మ.12:30 గం. నుండి మ.3:30 గం. మధ్య నిర్వహించబడుతుంది. సవివరమైన నియమ నిబంధనల కోసం ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవండి. మరణించిన రుణగ్రహీత విషయంలో, వారి న్యాయవారసులకు అన్ని నియమ నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నెం.	రుణగ్రహీత పేరు
శాఖపేరు: [illegible]	
758405001847	[illegible]
758405002230	[illegible]
శాఖపేరు:బాపట్ల - ఆంధ్రప్రదేశ్	
358305005113	[illegible]
358305005358	[illegible]
358305001724	[illegible]
శాఖపేరు:బాపులపాడు-హనుమాన్ జంక్షన్	
412805002687	[illegible]
శాఖపేరు:చిలకలూరిపేట	
280505007820	[illegible]
280505007401	[illegible]
శాఖపేరు:చీరాల	
238605001467	[illegible]
శాఖపేరు:గొల్లపూడి- ఆంధ్రప్రదేశ్	
363005002078	[illegible]
శాఖపేరు:గుంటూరు	
630705030941	[illegible]
630705030764	[illegible]
శాఖపేరు: గుంటూరు-కొత్తపేట	
664905602055	[illegible]
శాఖపేరు:గుంటూరు-పట్టాభిపురం	
058905009466	[illegible]
శాఖపేరు:జగ్గయ్యపేట	
179705005783	[illegible]
శాఖపేరు:[illegible]	
053405017796	[illegible]
శాఖపేరు:[illegible] -ఆంధ్రప్రదేశ్	
377405000410	[illegible]
377405000418	[illegible]

రుణ ఖాతా నెం.	రుణగ్రహీత పేరు
శాఖపేరు: [illegible]	
069705022334	[illegible]
శాఖపేరు: [illegible]	
069805018132	[illegible]
069805018128	[illegible]
069805017236	[illegible]
శాఖపేరు: [illegible]	
069305013226	[illegible]
శాఖపేరు: [illegible]	
377905002751	[illegible]
శాఖపేరు:[illegible]-ఆంధ్రప్రదేశ్	
377005003976	[illegible]
377005002384	[illegible]
377005002474	[illegible]
377005003152	[illegible]
377005002045	[illegible]
377005003496	[illegible]
శాఖపేరు:[illegible]	
395105003134	[illegible]
శాఖపేరు: [illegible]	
307505000699	[illegible]
307505000494	[illegible]
శాఖపేరు:నర్సరావుపేట	
751905000788	[illegible]
శాఖపేరు:[illegible]	
067905021216	[illegible]
067905020244	[illegible]
శాఖపేరు:నెల్లూరు	
631005022441	[illegible]
శాఖపేరు:[illegible]	
131305008713	[illegible]

రుణ ఖాతా నెం.	రుణగ్రహీత పేరు
శాఖపేరు: [illegible]	
069905010702	[illegible]
శాఖపేరు: [illegible]	
070105015892	[illegible]
070105016843	[illegible]
070105015640	[illegible]
070105015704	[illegible]
070105015817	[illegible]
శాఖపేరు: [illegible]	
236805001953	[illegible]
శాఖపేరు: [illegible]	
378005003677	[illegible]
శాఖపేరు: [illegible]	
044005008056	[illegible]
శాఖపేరు: [illegible]-ఆంధ్రప్రదేశ్	
362605000818	[illegible]
శాఖపేరు: విజయవాడ-[illegible]	
438005000162	[illegible]
శాఖపేరు: విజయవాడ [illegible]	
030305005737	[illegible]
శాఖపేరు: [illegible]-ఆంధ్రప్రదేశ్	
375905002289	[illegible]
శాఖపేరు:[illegible]	
222605000796	[illegible]
శాఖపేరు: హైదరాబాద్-[illegible]	
238405000779	[illegible]
శాఖపేరు: జనగాం	
070305014478	[illegible]
శాఖపేరు: సిద్దిపేట	
069105022523	[illegible]
069105021442	[illegible]

తేది: 11.11.2024 , ప్రదేశం: బాపట్ల, గుంటూరు, పల్నాడు, కృష్ణా, ఎన్టీఆర్, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీకాకుళం, పశ్చిమగోదావరి,ఏలూరు, పార్వతీపురం మన్యం, మెదక్, జగ్గయ్యపేట, వరంగల్

సం/- అధీకృత అధికారి, ICICI బ్యాంక్ లిమిటెడ్ తరఫున

భవానీ దీక్ష స్వీకరణ నేటి నుంచే

విజయవాడ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఇంద్రకీలాద్రిపై శ్రీదుర్గామల్లేశ్వర దేవస్థానంలో భవానీ దీక్ష స్వీకరణ కార్యక్రమం సోమవారం ప్రారంభం కానుంది. ఉదయం ఏడు గంటల నుంచి ఆలయంలో మాలధారణలు చేయనున్నారు. డిసెంబరు 25వ తేదీ వరకు దీక్షలు కొనసాగుతాయి. కార్తీక మాసం దశమి ఏకాదశి తిధి ద్వయంలో శుభముహూర్తాన దీక్షల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నెల 15వ తేదీ వరకు మండల దీక్షలను స్వీకరించవచ్చు. డిసెంబరు 1 నుంచి 5వ తేదీ వరకు అర్ధమండల దీక్షా ధారణలు జరుగుతాయి.





సదస్సులో ప్రసంగిస్తున్న ఏఆర్ సింధు

అంగన్వాడీని ప్రభుత్వ విభాగం చేయాలి

» స్వర్ణోత్సవ సభలో వక్తలు

గవర్నర్‌పేట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : అంగన్వాడీని ప్రభుత్వ విభాగం చేయాలని, బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని, అంగన్వాడీ టీచర్లు, ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆలిండియా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏఆర్ సింధు డిమాండ్ చేశారు. ఎంజీ రోడ్డులోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం అంగన్వాడీ స్వర్ణోత్సవాల సందర్భంగా రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నేటికీ దేశంలో 80 శాతం మంది పేదరికంలోనే ఉన్నారని, వారిలో 70 శాతం మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారన్నారు. అంగన్వాడీ వ్యవస్థను పథకంగా కొనసాగించడమే దీనిని సరిచేయడానికి మార్గమన్నారు. బీజేపీ ప్రభుత్వం గత పదేళ్ల కాలంలో దీనికి తగిన నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేస్తున్నదని ఆరోపించారు. టెక్నాలజీని వాడి అంకెల గారడీ చేస్తూ వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలియకుండా ప్రభుత్వాలు చూస్తున్నాయన్నారు. ఈ ఏడాది అక్టోబరు 2 నుంచి వచ్చే సంవత్సరం అక్టోబరు 2వ తేదీ వరకు ఐసీడీఎస్ స్వర్ణోత్సవాలు నిర్వహిస్తూ పలు కార్యక్రమాలు, ఆందోళనలు చేపట్టనున్నట్టు తెలిపారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ, 42 రోజుల సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ, ప్రభుత్వం వద్దకు అంగన్వాడీల సమస్యలు తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సదస్సుకు ఫెడరేషన్ అధ్యక్షురాలు జి.బేబీరాణి అధ్యక్షత వహించారు. సదస్సులో ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఏవీ నాగేశ్వరరావు, కె.ధనలక్ష్మి తదితరులు ప్రసంగించారు.

రాష్ట్ర అవార్డుకు సైన్సు మాస్టారు



జగ్గయ్యపేట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : జగ్గయ్యపేటలో జీవీజే బాలుర ఉన్నత పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు గార్లపాటి చంద్రశేఖర్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. 1995లో ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి వేదాద్రి మెయిన్ స్కూల్‌లో చేరి, యూపీ స్కూల్‌గా స్థాయోన్నతి పొందేలా విద్యార్థుల సంఖ్యను పెంచారు. 30మంది ఉన్న బలుసుపాడు స్కూల్‌ను యూపీ స్కూల్‌గా మారేందుకు శ్రమించారు. నాగమయ్యబజార్ స్కూల్‌కు సొంత భవనం లేకపోవటంతో ఐదేళ్ల పాటు అద్దె భవనంలో పాఠశాలను నిర్వహించి శాశ్వత భవనాన్ని ఏర్పాటు చేయించారు. ముక్కపేటలో ప్రధానోపాధ్యాయుడిగా 50 మంది విద్యార్థులున్న స్కూల్‌ను 260 మందికి చేరాలా పనిచేశారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం పొందారు. గతేడాది ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు, ఎమ్మెల్సీ లక్ష్మణరావుల నుంచి ప్రశంసాపత్రం అందుకున్నారు. రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన చంద్రశేఖర్‌ను ఆదివారం ఎమ్మెల్యే తాతయ్య అభినందించారు.



పిల్లల కోసం వసతిగృహం గేటు వద్ద తల్లిదండ్రుల పడిగాపులు

మా పిల్లల్ని చూసుకోనివ్వరా..!

» బాలికల వసతిగృహం వద్ద తల్లిదండ్రుల ఆందోళన

మైలవరం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : నెలరోజులకు ఒకసారి తమ పిల్లలను చూడాలంటే గంటల తరబడి గేటు బయట ఇబ్బందులు పడాలా.. అని మైలవరంలోని ఎస్టీ బాలికల వసతిగృహ ప్రిన్సిపాల్‌పై విద్యార్థినుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం పిల్లలను చూసేందుకు వచ్చిన వారిని లోనికి అనుమతించేందుకు ప్రిన్సిపాల్ వెంకటరమణ నిరాకరించారు. ఉదయం 10 గంటలకు వస్తే మధ్యాహ్నం 2 గంటల తర్వాత లోనికి అనుమతించడం ఏమిటని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలకు వరుసగా మూడు రోజుల పాటు దొండకాయ పచ్చడి పెట్టారని, తాగునీరు శుభ్రంగా ఇవ్వడం లేదని, పిల్లల ప్రోగ్రెస్ కూడా ఇవ్వడం లేదన్నారు. లోపాలు బయట పడతాయనే లోనికి అనుమతించడం లేదని వారు ఆరోపించారు. దీనిపై ప్రిన్సిపాల్ వివరణ ఇస్తూ.. పిల్లలను చూసేందుకు రెండో ఆదివారం తల్లులకు మాత్రమే అనుమతి ఉంది. తండ్రులకు లేదు. ఇంటి నుంచి భోజనం తీసుకురాకూడదు. భోజనం, టిఫిన్ విషయంలో ఎప్పుడైనా వచ్చి పరిశీలించుకోవచ్చన్నారు.

ఎల్‌పీఎం గుదిబండ!

(5వ పేజీ తరువాయి)

చెప్పటానికి అవకాశం ఉంది. తనఖా అగ్రిమెంట్లకు అయితే ఈ అవకాశం లేదు. దీంతో భారీసంఖ్యలో తనఖా రిజిస్ట్రేషన్లు ఆగిపోతున్నాయి.

● ఒక గ్రామంలో 500 ఎల్‌పీఎం నంబర్లు ఉన్నాయనుకుందాం. ఇందులో ఎల్‌పీఎం నంబర్ 5లో రామయ్యకు ఎన్‌హెచ్-65 వెంబడి రెండు ఎకరాలు, దాని పక్కనే మరో రెండు ఎకరాలు, ఇంకో చోట ఎకరం ఉంది. భూ సేకరణ చేయాల్సి వస్తే ఒకే ఎల్‌పీఎం నంబర్ కింద మార్కెట్ విలువను అసెస్‌మెంట్ చేయటం జరుగుతుంది. విస్తరణకు హైవే పక్కన ఉన్న రెండు ఎకరాలకు రూ. కోటి నిర్ణయిస్తే.. ఎల్‌పీఎం నంబర్ పరిధిలోని మిగిలిన వాటికి కూడా పరోక్షంగా అదే విలువను నిర్ణయించినట్టు అవుతోంది. భవిష్యత్తులో భూ సేకరణ చేయాల్సి వచ్చినా, మిగిలిన భూములు కూడా తీసుకోవాల్సి వచ్చినపుడు ఎల్‌పీఎం నంబర్‌లో ఫలానా మార్కెట్ విలువ నిర్ణయించారని కోర్టును ఆశ్రయించే అవకాశాలు ఉంటాయి.

● ప్రతి ఏటా భూముల ధరలు నిర్ణయించాల్సిన సందర్భంలో కూడా సమస్యలు తప్పటం లేదు. ప్రభుత్వం కొత్తగా భూముల ధరలను నిర్దేశించమని చెబితే పరిస్థితి ఏమిటో అర్థం కావటం లేదు. ఉమ్మడి జిల్లాలో రీ సర్వే సమగ్రంగా జరగలేదు. జాతీయ రహదారి - 16 పక్కన ఒక గ్రామంలో సర్వే జరిగింది. మరో గ్రామంలో సర్వే జరగలేదు. ఎల్‌పీఎం నంబర్ల ప్రాతిపదికన మార్కెట్ విలువలను పెంచితే.. వేర్వేరు చోట్ల ఉన్న భూములకు ఒకే విలువ నిర్ణయమవుతుంది. హైవే పక్కన ఉన్న భూమికి మరోచోట ఉన్న భూమికి కూడా ఒకే విలువ వర్తిస్తుంది.

● రీ సర్వే అనంతరం వెంకట్రావు అనే రైతుకు చెందిన 10 ఎకరాల విస్తీర్ణం 11 ఎకరాలుగా వచ్చింది. వాస్తవంగా క్షేత్ర స్థాయిలో 10 ఎకరాలు మాత్రమే ఉంది. ఈ తప్పులు సరికాకపోవటం వల్ల వెంకట్రావు దగ్గర 10 ఎకరాలే ఉన్నప్పటికీ ఆ భూమిని కొనుగోలు చేస్తున్న నారాయణరావు 11 ఎకరాలకు స్టాంపు డ్యూటీ చెల్లించాల్సి వస్తోంది. అలాగే సోమయ్య అనే రైతుకు 10 ఎకరాల భూమి ఉంటే సర్వే తర్వాత 9 ఎకరాలుగా ఉంది. దీంతో తన 10 ఎకరాలను అమ్ముకున్నా.. 9 ఎకరాలు మాత్రమే విక్రయించాల్సి వస్తోంది.


● రిజిస్ట్రేషన్ ముందు సబ్ డివిజన్ జరిగినా .. ఆ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయితే తప్ప ఆస్తి హక్కుల బదిలీ జరగవు. సబ్ డివిజన్ జరిగిన తర్వాత రిజిస్ట్రేషన్ జరగకపోతే .. ఆ ఎల్‌పీఎం నంబర్ సబ్ డివిజన్స్ రికార్డులలో జంక్ వ్యాల్యూగా ఉంటాయి.

● సర్వే నంబర్ అనేది స్థిరమైనది. భౌగోళిక కోఆర్డినేట్లతో చూస్తే అది ఎప్పుడూ మారదు. ఆస్తిని గుర్తించటం, దాని విలువను అంచనా వేయటం చాలా సులభంగా ఉంటుంది. ఎల్‌పీఎం అనేది డైనమిక్ ఎంట్రీగా ఉంటుంది. రిజిస్ట్రేషన్స్ విషయంలో భౌగోళిక స్థానాన్ని అందించదు. సర్వే నంబర్ విధానంలో మార్పులు ఉండవు. అదే ఎల్‌పీఎం నంబర్ ఎప్పటికప్పుడు మారుతూ వస్తోంది. దీని వల్ల నిషేధిత భూములను గుర్తించటం కష్టమౌతోంది.

కార్తీకాన ఆలయాలు కిటకిట

» దుర్గమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు

వన్‌టౌన్/మోపిదేవి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : దుర్గమ్మవారిని దర్శించుకునేందుకు ఆదివారం విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కార్తీకమాసం, ఆదివారం సెలవు దినం కావటంతో ప్రత్యేకంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. క్యూలలో, ఆలయం వద్ద భక్తుల రద్దీని నియంత్రించేందుకు ఈవో రామారావు, వన్‌టౌన్ సీఐ గురుప్రకాశ్‌తో కలిసి ప్రత్యేక చర్యలు చేపట్టారు. కార్తీకమాసాన్ని పురస్కరించుకుని ఆలయంలో సహస్రలింగార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. మల్లేశ్వర స్వామి సన్నిధిలో సహస్రలింగాలకు అభిషేకం, బిల్వార్చన, పుష్పార్చన తదితరాలను నిర్వహించారు. ఆకాశదీపాన్ని వెలిగించి ధ్వజారోహణం చేశారు.







దుర్గగుడి క్యూలలో వేచి ఉన్న భక్తులు

సుబ్బారాయుడికి ఒక్కరోజే రూ.10 లక్షలకుపైగా ఆదాయం

మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. కార్తీక మాసం ఆదివారం భక్తులు వేలాదిగా తరలివచ్చారు. నాగపుట్టలో పాలుపోసి స్వామివారిని దర్శించుకుని విశేష పూజలు చేశారు. నాగవల్లి వృక్షం వద్ద ముడుపులు కట్టి మొక్కుబడులు చెల్లించుకున్నారు. కార్తీక దీపారాధనలు నిర్వహించారు. సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి రోజువారి నిర్వహించే అర్జిత సేవా కార్యక్రమాల ద్వారా ఆదివారం ఒక్కరోజు రూ.10,59,330లు సమకూరినట్టు ఈవో దాసరి శ్రీరామవరప్రసాదరావు తెలిపారు.

టోల్‌గేట్ ఉద్యోగి అనుచిత ప్రవర్తన

వన్‌టౌన్ : దుర్గమ్మ దర్శనానికి వచ్చిన భక్తుడిపై టోల్‌గేట్ వద్ద ప్రైవేటు ఉద్యోగి చేయిచేసుకున్నాడు. భవానీపురం జోజి నగర్‌కు చెందిన మెట్టు పిచ్చిరెడ్డి కుటుంబసభ్యులతో ద్విచక్ర వాహనంపై ఆదివారం దుర్గమ్మ దర్శనానికి వచ్చాడు. దర్శనం అనంతరం కొండపై నుంచి దిగుతుండగా టోల్‌గేట్ సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయం ఎదురుగా ఓ కారు పిచ్చిరెడ్డిని ఢీకొనబోయింది. దీంతో పిచ్చిరెడ్డి అక్కడ విధులు నిర్వహిస్తున్న టోల్‌గేట్ ఉద్యోగి సాయిని వాహనాలు ఆపి టిక్కెట్లు తీసుకునేటప్పుడు కొంచెం జాగ్రత్తగా ఉండాలని సూచించాడు. దీంతో ఆవేశంగా సాయి సమీపంలో ఉన్న పొంగలి గిన్నెతో పిచ్చిరెడ్డిని కొట్టాడు. భక్తులందరూ టోల్‌గేట్ ఉద్యోగిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న వన్‌టౌన్ పోలీసులు సాయిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.



స్వామివారి సన్నిధిలో కిక్కిరిసిన భక్తులు

భవానీ దీక్షలకు 42 ఏళ్లు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ







» 1982 నుంచి భవానీ మాలధారణ

» నాడు ఐదుగురితో దీక్ష ప్రారంభం

» నేడు 15లక్షలకు చేరిన మాలధారణలు

» దుర్గామల్లేశ్వర పీఠం గురూజీ నాగరాజుశాస్త్రి

(ఆంధ్రజ్యోతి - విజయవాడ)

ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మకు 1982 ముందు వరకు ఎలాంటి దీక్షలు, మాలధారణ లేదు. అయ్యప్పస్వామికి ఉన్నట్టుగానే కనకదుర్గమ్మకు ఒక మాల ఉంటే బాగుంటుందని ముగ్గురితో మొదలైన ఆలోచనకు 1982లో అంకురార్పణ జరిగింది. నాడు ఐదుగురితో మొదలైన దీక్షలు ఇప్పుడు 10లక్షలకు పైగా చేరుకున్నాయి. ఇంద్రకీలాద్రిపై ఉన్న దుర్గామల్లేశ్వరస్వామి పీఠం ఆధ్వర్యంలో సోమవారం నుంచి భవానీదీక్షల మాలధారణలు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతం ఇంద్రకీలాద్రిపై 42వ సంవత్సరం మాలధారణలు జరుగుతున్న సందర్భంగా పీఠాధిపతి యద్దనపూడి నాగరాజుశాస్త్రి(రాజాజీ గురూజీ)తో ప్రత్యేక ఇంటర్వ్యూ..



రాజాజీ

? ఇంద్రకీలాద్రి భవానీ దీక్షలు ఎప్పుడు ప్రారంభమయ్యాయి

● ఇంద్రకీలాద్రిపై 1980వ సంవత్సరంలో దుర్గామల్లేశ్వరస్వామి పీఠం ఉండేది. ఇది దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తోంది. ఆ రోజుల్లో అయ్యప్పస్వామి మాలలు బాగా ధరించేవారు. అయ్యప్ప దీక్ష మాదిరిగా కనకదుర్గమ్మ దీక్ష తీసుకుంటే ఎలా ఉంటుందన్న ఆలోచన నాడు వచ్చింది. దీక్షను తీసుకోవాలంటే కొన్ని నియమాలు, నిబంధనలు ఉంటాయి. 1982వ సంవత్సరంలో నేను, రాచకొండ కామేశ్వరశాస్త్రి, యనమండ్ర మల్లేశ్వరశాస్త్రి కలిసి భవానీదీక్షల గురించి ఆలోచించాం. ఈ ఆలోచన వచ్చిన తర్వాత మాతోపాటు నాటి ఆలయ ప్రధానార్చకులు లింగంభట్ల రామకృష్ణశర్మ, రాచకొండ లక్ష్మణశాస్త్రి ఐదుగురు కలిసి కంచి పీఠానికి వెళ్లాం. అప్పటి కంచి పీఠాధిపతి చంద్రశేఖర సరస్వతిని కలిసి విషయం చెప్పాలనుకున్నాం. మేము వెళ్లే సరికి ఆయన పీఠంలో లేరు. కంచికి 40 కిలోమీటర్ల దూరంలో ఆయన ఒక యాగంలో బిజీగా ఉన్నారు.

? చంద్రశేఖర సరస్వతి స్వామి ఏమన్నారు

● స్వామిజీని కలిసి కనకదుర్గమ్మకు ప్రత్యేక దీక్ష తీసుకుని, మాలధారణ చేయాలనుకుంటున్నామని వివరించాం. దీనికి చంద్రశేఖర సరస్వతి శుభం పలికారు. అయ్యప్పస్వామి దీక్షలా కనకదుర్గమ్మకు దీక్ష తీసుకోవచ్చని చెప్పారు. అయ్యప్పస్వామి దీక్ష తీసుకున్న భక్తులు నలుపు రంగు దుస్తులు ధరిస్తారు కాబట్టి కనకదుర్గమ్మకు ఎరుపు రంగు అంటే ప్రీతికరం అయినందున మాలధారణలో ఆ రంగు దుస్తులను ధరించాలని స్వామిజీ సూచించారు. తర్వాత మమ్మల్ని ఆశీర్వదించి దీక్షకు సంబంధించిన ఏర్పాటు చేసుకోమని ఆదేశించి పంపించారు.

? తొలిసారిగా ఎంతమంది మాలధారణ చేశారు

● కంచి పీఠాధిపతి 1982లో కనకదుర్గ దీక్షకు ఆమోదం తెలిపిన తర్వాత తొలిసారిగా మేము ఐదుగురం కలిసి భవానీదీక్షలు తీసుకున్నాం. కొండపై పీఠం ఉన్నందున ఇక్కడే దీక్షలు తీసుకున్నాం. చంద్రశేఖర సరస్వతి వద్దకు వెళ్లిన ఐదుగురు మొదటిసారిగా మాలధారణ చేశాం. ఆ సంవత్సరమే భవానీ మాలధారణకు అంకురార్పణ జరిగింది. అయ్యప్ప మాలధారణ మాదిరిగా కార్తీక శుద్ధ ఏకాదశి నుంచి మాలధారణలు మొదలవుతాయి. నేటికీ ఇదే కొనసాగుతోంది.

? ఇప్పుడు మాలధారణల సంఖ్య ఎంత

● తొలుత భవానీదీక్ష ఐదుగురితో మొదలైనా తర్వాత ఈ సంఖ్య గణనీయంగా పెరిగింది. 1983లో పది మంది, 1984లో 20 మందికి దీక్షలు తీసుకున్నారు. అప్పటి నుంచి ప్రతీఏడాది అమ్మవారి మాలధారణలు చేసే వారిసంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తోంది. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిపి ప్రతి ఏడాది 10-15లక్షల మంది భవానీ దీక్షలు తీసుకుంటున్నారు. దీక్షధారుల్లో ఉత్తరాంధ్ర భక్తులు అధిక సంఖ్యలో ఉంటారు. మొదటిసారిగా భవానీ దీక్ష తీసుకున్న తర్వాత విజయవాడలో అమ్మవారి మాలధారణ కోసం ప్రచారం చేశాం. విజయవాడ వన్‌టౌన్ ప్రాంతంలో కొందరు మాలధారణకు ముందుకొచ్చారు. భవానీ దీక్షల గురించి పీఠం ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లోను ప్రచారాలు ప్రతి ఏడాది జరుగుతాయి.

అప్పటి వరకు దీక్ష అయినా, మాలధారణ అయినా అయ్యప్పస్వామిదే. ఈ దీక్షలను చూసిన తర్వాత దుర్గమ్మకు ఇటువంటి దీక్షలు ఉంటే బాగుంటుందని నాటి అర్చకులు భావించారు. నాడు పుట్టిన ఈ ఆలోచన తెలుగు రాష్ట్రాల్లో నేడు లక్షలాది మందిని భవానీ దీక్షల వైపు నడిపించింది.

వ్యాపార కేంద్రంగా బందరు

» ప్రతి నియోజకవర్గంలో పరిశ్రమలకు స్థలం

» ఎంఎస్‌ఎంఈ ద్వారా రుణాలు, నిరుద్యోగ యువతకు శిక్షణ

» మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి

మచిలీపట్నం టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : యువ పారిశ్రామికవేత్తలందరికీ శిక్షణ ఇస్తూ రుణాలు, వనరులు కల్పిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఆదివారం జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో సత్య కన్వెన్షన్ హాలులో 72 వ్యాపార వాణిజ్య సంస్థల ప్రతినిధులు మంత్రి రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, గోల్డ్‌ప్రిన్స్ అధినేత చలమలశెట్టి నరసింహారావులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. మరో ఏడాదిలో మచిలీపట్నంలో 60 పరిశ్రమల స్థాపనకు ప్రణాళిక రూపొందించామని, యువ పారిశ్రామికవేత్తల లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని చెప్పారు. బందరు పోర్టు ఏర్పడుతున్నందున సీఎం చంద్రబాబు పోర్టు ఆధారిత అనుబంధ పరిశ్రమలతో పాటు యువత పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు కావలసిన వనరులు, శిక్షణ ఇచ్చేందుకు ముందుకు వచ్చారన్నారు. మచిలీపట్నంలో మరో జ్యూయలరీ పార్కు ఏర్పాటు చేసి వివిధ వ్యాపార సంస్థలకు బ్యాంకు రుణ సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఇందుకు కావలసిన స్థలాన్ని అన్వేషిస్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ వంద ఎకరాల భూమిని పరిశ్రమలకు కేటాయించి నిరుద్యోగ సమస్యను పారద్రోలుతామన్నారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల మాట్లాడుతూ, రాష్ట్రాన్ని వ్యాపార రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు చంద్రబాబు కృషిచేస్తున్నారని, ఈ అవకాశాన్ని వ్యాపారులు వినియోగించుకోవాలన్నారు. బండి రామకృష్ణ మాట్లాడుతూ, కష్టపడి పనిచేస్తే వ్యాపార రంగంలో రాణించవచ్చన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మద్దుల గిరీష్ మాట్లాడుతూ, ప్రభుత్వం ముందుకు వస్తే మచిలీపట్నంలో వ్యాపార రంగాలు అభివృద్ధి చెందే అవకాశాలున్నాయన్నారు. వ్యాపార రంగంలో విజయాలు సాధించిన పలువురు వ్యాపార వేత్తలను మంత్రి రవీంద్ర సత్కరించారు.



అతిథులను సత్కరిస్తున్న చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు

బీసీలకు సముచిత స్థానం : రవీంద్ర

మచిలీపట్నం టౌన్ : గీత కార్మికులకు ఇచ్చిన వాగ్దానం మేరకు త్వరలో 340 వైన్‌షాపులకు నోటిఫికేషన్ ఇస్తామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో హర్ష కళాశాల ప్రాంగణంలో వీరంకి గురుమూర్తిని గౌడ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చిన సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణను గౌడ సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, ఎన్నికల ముందు బీసీలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు త్వరలో బీసీల రక్షణ చట్టం తీసుకుని వస్తామన్నారు. రాష్ట్రమంతటా తిరిగి బీసీల సమస్యపై అధ్యయనం చేసి నివేదికను సీఎం చంద్రబాబుకు సమర్పించామన్నారు. రాష్ట్రంలో బీసీ కులాలు ఎక్కువ శాతం ఉన్నందున బీసీలకు కూటమి ప్రభుత్వంలో సముచిత స్థానం లభించిందన్నారు. వీరంకి గురుమూర్తికి గౌడ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చారన్నారు. గీత కార్మికులు తీసే కల్లును పులియబెట్టి కొన్ని ఔషధాలను వెలికితీసేందుకు పరిశోధన చేపడుతున్నామన్నారు. వీరంకి గురుమూర్తి మాట్లాడుతూ, తనకు ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానన్నారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, టీడీపీ బీసీ సెల్ నేత కొనకళ్ల బుల్లయ్య, మాజీ కౌన్సిలర్ బత్తిన దాసు, జిల్లా బీసీ సంక్షేమ సంఘ నాయకుడు కేవీవీ సత్యనారాయణ, బి.నాగబాబు, ఎస్.రాంబాబు, గౌడ ఉద్యోగుల సంఘ నాయకులు రాము, ఎం.శ్యామ్‌నాథ్, కె.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



వీరంకి గురుమూర్తిని సత్కరిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, గౌడ సంఘాల నాయకులు



మచిలీపట్నం హైవే పక్కన మొక్క నాటిన ఎన్నారై సురేష్, స్వచ్ఛ చల్లపల్లి సారథులు

చల్లపల్లి టు మచిలీపట్నం ఎన్నారై స్వచ్ఛతా రన్

» సురేష్ వెంట అడుగులు వేసిన స్వచ్ఛ కార్యకర్తలు

చల్లపల్లి/మచిలీపట్నం టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : స్వచ్ఛ చల్లపల్లి ఖ్యాతిని అమెరికాలో వ్యాప్తిచేస్తున్న ప్రవాస భారతీయుడు, చల్లపల్లి వాసి నాదెళ్ల సురేష్ శనివారం చల్లపల్లి-మచిలీపట్నం స్వచ్ఛతా పరుగు నిర్వహించారు. స్వచ్ఛ చల్లపల్లి పదేళ్ల వేడుకలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన స్వచ్ఛ చల్లపల్లి స్ఫూర్తిని చాటిచెప్పేందుకు స్వచ్ఛతా పరుగు చేశారు. స్వచ్ఛ చల్లపల్లి సారథులు డాక్టర్ డీఆర్కే ప్రసాద్, పద్మావతి, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, కార్యకర్తలు సురేష్‌తో కలిసి పాదయాత్ర చేశారు. యువత, మహిళలు, వృద్ధులు 60మందికి పైగా పాల్గొన్నారు.

100 మొక్కలు నాటిన కార్యకర్తలు

చల్లపల్లి నుంచి స్వచ్ఛతా పరుగు, పాదయాత్రలో భాగంగా మచిలీపట్నం ఎస్ఎన్.గొల్లపాలెం వద్ద హైవేపై స్వచ్ఛ కార్యకర్త, నర్సరీ నిర్వాహకుడు తాతినేని రమణ ఆధ్వర్యంలో 100 మొక్కలను కార్యకర్తలు నాటారు. ఏడాదిపాటు మొక్కల నిర్వహణ బాధ్యత తీసుకుంటానని రమణ తెలిపారు.

స్వచ్ఛతతో ఆరోగ్యం, ఆనందం

స్వచ్ఛత ప్రజల ఆరోగ్యానికి, ఆనందానికి దోహదపడుతుందని చల్లపల్లి రథసారథులు డీఆర్కే ప్రసాద్ అన్నారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల స్వచ్ఛతపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలన్నారు. పరిసరాల శుభ్రత వల్ల రోగాలు దరి చేరవన్నారు. పరిసరాల శుభ్రత వల్ల మానసిక ఆనందం పొందగలుగుతామన్నారు. మచిలీపట్నంలో మంత్రి రవీంద్ర ఆధ్వర్యంలో బంగారు బందరు పేరుతో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలు నిర్వహించడం ముదావహమన్నారు. కార్యక్రమంలో జనసేన నేత బండి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నూతన విద్యా సంస్కరణలతో ప్రమాదం!

» మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ

గన్నవరం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : నూతన విద్యా సంస్కరణల ప్రమాదాన్ని గుర్తించకపోతే విద్యార్థి, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని, కొత్త ఉద్యోగాలు రాక యువత భవిష్యత్ అగమ్య గోచరం అవుతుందని మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ అన్నారు. గన్నవరం రోటరి ఆడిటోరియంలో షేక్ సాబ్జి వేదికలో రెండు రోజుల పాటు జరిగిన యూటీఎఫ్ కృష్ణాజిల్లా స్వర్ణోత్సవ మహాసభలు ఆదివారంతో ముగిసాయి. సభలకు యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.కనకారావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన శర్మ మాట్లాడుతూ 50ఏళ్ల విద్యా వ్యవస్థలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. నూతన ఆర్థిక సంస్కరణల ప్రభావం ఉద్యోగులపై ఎక్కువగా ఉంటుందన్నారు. పాము మీద కోపంతో పక్షి ముంగిసను తీసుకువచ్చినట్టు ప్రస్తుత ఉపాధ్యాయుల పరిస్థితి ఉందని, కాపాడేందుకు పెట్టుకున్న ముంగిస తిరిగి పక్షిని తినేసిందని దీన్ని బట్టి పాలకులు ఎవరైనా విద్యారంగాన్ని తినేస్తారనే విషయాన్ని ఉపాధ్యాయులు గమనించాలన్నారు. ప్రస్తుతం ఎన్డీఏ కూటమి విద్యావ్యవస్థను ప్రక్షాళన చేయలేక ఇంకో అడుగు ముందుకు వేసి కార్పొరేట్ విద్యకు పెద్ద పీట వేసినా ఆశ్చర్యపడాల్సింది లేదన్నారు. ఈ ప్రభావం పాఠశాలలపై పడుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసే పరిస్థితి లేదని దీనిపై పోరాడేందుకు సంఘటితంగా ఉండే సంఘాలు తగ్గిపోతున్నాయన్నారు. 94శాతం మంది ప్రయివేటు ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. ప్రవేటైజేషన్ అంటేనే సెంట్రలీకరణ అన్నారు. కార్పొరేట్ కాలేజీలు, ఆస్పత్రులు గ్రామాల్లో పెట్టరని పట్టణాల్లో పెట్టి అందరిని అక్కడికి రప్పిస్తారన్నారు. ప్రభుత్వ రంగంలో అయితే అది జరగదన్నారు. దేశంలో ఇంజనీరింగ్ పూర్తి చేసిన వారిలో 15శాతం మందికి మాత్రమే అర్హతను బట్టి ఉద్యోగాలు వస్తున్నాయని, మిగిలిన వారు సచివాలయాల్లో, వలంటీర్‌లలో ఇంజనీర్‌లు ఉండటమే దానికి నిదర్శనమన్నారు. విద్యా వ్యవస్థను కాపాడుకునేందుకు పోరాటాలే శరణ్యమన్నారు. మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, యూటీఎఫ్ నాయకులు కేపీ ఉమామహేశ్వరరావు, ఎస్పీ మనోహర్, నక్కా వెంకటేశ్వర్లు, జె.లెనిన్ బాబు, ఎన్.ప్రభాకర్, హుస్సేన్, మరీదు వరప్రసాద్, రాజాబాబు, రవిబాబు, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	122,131, 142
చికెన్ విత్ స్కిన్	230
చికెన్ స్కిన్‌లెస్	240

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 565

సుందరయ్య రెడ్ వలంటీర్స్ శ్రమదానం

గన్నవరం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): సుందరయ్య రెడ్ వలంటీర్స్ దళం ఎంపీడీవో కార్యాలయం నుంచి బాలికల హైస్కూల్ వరకూ డ్రెయినేజీలను శుభ్రం చేసి చెట్లను తొలగించి ఆదివారం శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా దళం కన్వీనర్ ఎం.నాగబ్రహ్మచారి మాట్లాడుతూ, ప్రతి ఆదివారం సుందరయ్య రెడ్ వలంటీర్స్ దళం శ్రమదానం చేస్తుందన్నారు. మళ్లీ తమ సేవలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కరోనా సమయంలో ఏర్పడిన దళం కరోనాతో మృతి చెందిన వారి అంత్యక్రియలు ఉచితంగా చేయటంతో పాటు పలు ప్రాంతాలను శుభ్రం చేశామన్నారు. మిరప నాగేశ్వరరావు, కైలే ఏసుదాసు, మల్లంపల్లి ఆంజనేయులు, ఆంటోని తదితరులు పాల్గొన్నారు.

మూతపడి పదేళ్లు!

- అద్దెభారం నెపంతో 2014లో రైతుబజారును మూసేసిన అధికారులు
- ఊరికి దూరంగా ఏర్పాటు.. ఆదరణలేక మూత
- మళ్లీ ఏర్పాటుపై పట్టించుకోని అధికారులు.. పాలకులు
- ప్రైవేటు వ్యాపారుల ఇష్టారాజ్యం
- వినియోగదారులు విలవిల

(హనుమాన్‌జంక్షన్ - ఆంధ్రజ్యోతి)

పాలకులు మారుతున్నా హనుమాన్‌జంక్షన్‌లో ప్రజానీకానికి రైతుబజార్ కష్టాలు మాత్రం తీరడం లేదు. రైతుబజారు మూతపడి పదేళ్లు అయ్యింది. అయినా పాలకులు కళ్లు తెరవలేదు. మండల కేంద్రంలో కూరగాయల మార్కెట్ ఉన్నా గన్నవరం, విజయవాడ, గుడివాడ మార్కెట్‌ల్లో కంటే హనుమాన్‌జంక్షన్‌లో కూరగాయల ధరలు అధికం. ప్రభుత్వ రైతు బజారు లేక పోవడంతో ప్రైవేటు వ్యాపారులు తమ ఇష్టారాజ్యంగా అధిక ధరలకు కూరగాయలు విక్రయించడంతో ప్రజానీకం ఆందోళన చెందుతున్నారు. రెండు జిల్లాలు, నాలుగు మండలాల సరిహద్దు ప్రాంతం హనుమాన్ జంక్షన్‌లో ప్రభుత్వ రైతు బజార్ లేకపోవడంతో కూరగాయల ధరలు ఆకాశన్నంటుతున్నాయి. ప్రభుత్వ అధీనంలో రైతు బజారు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



హనుమాన్‌జంక్షన్‌లో ప్రైవేట్ కూరగాయల మార్కెట్

2000లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన కూరగాయలను సరసమైన ధరలకు అందించాలన్న లక్ష్యంతో నూజివీడు రోడ్డులో ప్రైవేటు స్థలంలో ఏర్పాటు చేసిన రైతుబజారు సజావుగా సాగుతున్నా.. అద్దెభారం నెపంతో 2014లో అధికారులు మూసివేశారు. దీంతో రైతుబజారును అద్దె భారం లేకుండా ప్రభుత్వ స్థలంలోనే ఏర్పాటు చేయాలన్న ఆలోచనతో బాపులపాడు మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రభుత్వ స్థలంలో రైతు బజారును ఏర్పాటు చేశారు. మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రైతు బజార్‌ను 2014 ఫిబ్రవరి 16న ప్రారంభించారు. రూ.25లక్షల వ్యయంతో 39 దుకాణాలు ఉండే విధంగా రెండు షెడ్లు ఏర్పాటు చేశారు. అది ప్రజలకు దూరంగా ఉండడంతో ఆదరణ లేక మూతపడింది. అప్పటి నుంచి ప్రజలు ప్రైవేటు మార్కెట్‌పైనే ఆధారపడుతూ వస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద లక్షలాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన షెడ్లు నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రైతు బజారును ఏర్పాటు చేసి ప్రజలకు సరసమైన ధరల కు కూరగాయలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజానీకం కోరుతున్నారు.

సిండికెట్‌గా ప్రైవేట్ వ్యాపారులు



జంక్షన్‌లో అంతా ప్రైవేట్ వ్యాపారులు కావడం వలన సిండికెటుగా మారి కూరగాయల ధరలను బాగా పెంచి విక్రయిస్తున్నారు. ప్రభుత్వం కూడా రైతు బజారును ఏర్పాటు చేస్తే పోటీ ఏర్పడి ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కూరగాయలు లభిస్తాయి. ఇందుకు పాలకులు చొరవ తీసుకొని కృషి చేయాలి. అప్పుడే తక్కువ ధరకు కూరగాయలు లభిస్తాయి.

- పాబోలు సుధాకర్, వినియోగదారుడు

రైతుకు న్యాయం జరగడంలేదు



కూరగాయల మార్కెట్‌లో రైతులకు గిట్టుబాటు ధర రావడంలేదు. ఇక్కడ దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేసి ధరలు పెంచి విక్రయించడం వలన ప్రజలపై భారం పడుతోంది. రైతుబజారు ఏర్పాటు చేస్తే దళారులను అరికట్టవచ్చు. రైతులకు, వినియోగదారులకు న్యాయం జరుగుతుంది.

- తోట సాంబశివరావు, రైతు సంఘం నాయకుడు



వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ధ్వజ స్తంభానికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఘనంగా శివాలయం ధ్వజస్తంభం గ్రామోత్సవం

హనుమాన్‌జంక్షన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): బాపులపాడు ధర్మ కోనేరు చెరువు గట్టు మీద గ్రామస్తులు చేపట్టిన భ్రమరాంబ సమేత శ్రీశైల మల్లికార్జున స్వామి దేవస్థానంలో ప్రతిష్ఠించనున్న ధ్వజ స్తంభానికి ఆదివారం ఘనంగా గ్రామోత్సవం జరిపారు. ఈ నెల 20న ఆలయ ప్రతిష్ఠా మహోత్సవం నిర్వహించడానికి సన్నాహాలు చేపట్టారు. అందులో భాగంగా మైలవరంలో గ్రానైట్ రాయితో తయారు చేసిన 45 అడుగుల ధ్వజస్తంభం ఆలయానికి తోడ్కొని వచ్చారు. ఈ సందర్భంగా ధ్వజ స్తంభానికి స్థానిక నూజివీడు రోడ్డులోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం, అభయాంజనేయ స్వామి దేవస్థానం, షిరిడీ సాయిబాబా మందిరం, గంగానమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు వేడుకగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఆలయ కమిటీ నిర్వాహకులు గూడవల్లి చిన్నా, వీరమాచనేని నాగయ్య, కొల్లి వెంకట్రావు, తమరి రమేష్, గొట్టిపాటి రాంబాబు, గూడపాటి రత్నశేఖర్ పర్యవేక్షించారు.





విద్యార్థి సాయి ప్రశాంత్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ మాధవీలత

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

గన్నవరం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ప్రిన్సిపాల్ దాసరి మాధవీలత అన్నారు. స్థానిక మల్లికార్జున హైస్కూల్‌లో 6వ తరగతి చదువుతున్న మానికొండ సాయి ప్రశాంత్ ఫెన్సింగ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కాగా ఆదివారం అభినందించారు. ఈ సందర్భంగా మాధవిలత మాట్లాడుతూ, రాష్ట్రస్థాయి అండర్-14 ఫెన్సింగ్ సబర్ విభాగంలో జిల్లా తరుపున ఆడి చక్కటి క్రీడా నైపుణ్యం ప్రదర్శించి కాంస్య పతకం సాధించాడని తెలిపారు. పీడీ వంశీకృష్ణ పాల్గొన్నారు.



గురుమూర్తికి అభినందనలు తెలుపుతున్న దండమూడి చౌదరి

గురుమూర్తికి దండమూడి అభినందన

ఉయ్యూరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితుడైన వీరంకి వెంకట గురుమూర్తికి తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు దండమూడి చౌదరి అభినందనలు తెలిపారు. తోట్లవల్లూరులో ఆదివారం ఎమ్మెల్యే వర్లకుమార్ రాజాతో కలిసి గురుమూర్తికి పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువాతో సత్కరించారు.



డాక్టర్ మహేష్‌ను సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు

వీఆర్ సిద్ధార్థలో బోన్‌హెల్త్‌పై అవగాహన

పెనమలూరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : స్థానిక వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల (డీమ్డ్ టుబీ యూనివర్సిటీ) వాకర్స్ అసోసియేషన్, ఎన్ ఎస్ఎస్ ఆధ్వర్యంలో నాగార్జున ఆసుపత్రి సహకారంతో ఆదివారం ఎముకల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ యద్దనపూడి మహేష్ మాట్లాడుతూ, ప్రతిరోజూ శారీరక వ్యాయామం తప్పనిసరి అని, ధూమపానానికి, మద్యపానానికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంటు యార్లగడ్డ రూప్‌కుమార్, సెక్రటరీ సతీష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కొల్లా నరేంద్ర పాల్గొన్నారు.



ల్యాప్‌టాప్‌లు, వీల్‌చైర్ అందజేస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

దాతల సాయంతో ఉన్నత స్థాయికి చేరుకోవాలి

పెనమలూరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : దాతలు ఇతోధికంగా చేస్తున్న సహాయాలను వినియోగించుకొని లబ్ధిదారులు అభివృద్ధి పథంలో ప్రయాణించాలని స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం పోరంకి టీడీపీ కార్యాలయంలో షుమారు రెండు లక్షల వ్యయంతో ముగ్గురు విద్యార్థుల ఉన్నత విద్యకోసం మూడు లాప్‌టాప్‌లు, గండిగుంటకు చెందిన దివ్యాంగురాలు దైవకృపకు వీల్‌చైర్ అందించే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బోడె ప్రసాద్ స్నేహితులు వల్లభనేని తిరుమలరావు, గుర్రం చంద్రశేఖర్‌ల ఆర్థిక సహకారంతో ఈ సహాయం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కోయ ఆనంద్ ప్రసాద్, వెనిగళ్ల కుటుంబరావు, కొండా ప్రవీణ్, సూరపనేని ప్రసాద్ పాల్గొన్నారు.

బాలల్లో కంటి వ్యాధులపై అవగాహన



కంటివ్యాదులపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది

పెనమలూరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : బాలల నేత్ర సంరక్షణా వారాన్ని పురస్కరించుకొని బాలల్లో కంటి వ్యాధులు, బాల్య శుక్లం వ్యాధులపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు తాడిగడప ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం నేత్ర సంరక్షణ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రి ప్రాంగణంలో నడక కార్యక్రమాన్ని స్థానిక సీఐ వెంకటరమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పీడియాట్రిక్ కంటి వైద్యులు డాక్టర్ కృష్ణప్రియ, డాక్టర్ శరత్ చంద్ర మాట్లాడుతూ, పిల్లల్లో కంటి వ్యాదులపట్ల అవగాహన పెంచడానికి ప్రతి ఏడాది అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

టీడీపీ బీఎల్‌ఓలు క్రియాశీలకంగా వ్యవహరించాలి



ఓటరు నమోదును పరిశీలిస్తున్న ఆళ్ల గోపాలకృష్ణ

హనుమాన్‌జంక్షన్‌రూరల్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి) : ఓటర్ల జాబితా సవరణ 2025 టీడీపీ బీఎల్‌ఓలు క్రియాశీలకంగా వ్యవహరించి ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండేలా సహకరించాలని నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కో- ఆర్డినేటర్ ఆళ్ల గోపాలకృష్ణ సూచించారు. రంగన్నగూడెంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక శిబిరంలో ఓటర్ల నమోదు ప్రక్రియను సర్పంచ్ కసుకుర్తి రంగామణి, బీఎల్‌ఓలతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌ఓ కనకవల్లి శేషగిరిరావు, కసుకుర్తి వేణుబాబు, నజీమున్నిసా, అలుగుల అనంద్‌బాబు, అర్జునరావు పాల్గొన్నారు.

- కాకులపాడు గ్రామ పంచాయతీలోని 238, 239 పోలింగ్ కేంద్రాల్లో అంతర్భాగంగా ఉన్న రంగయ్య ప్పారావుపేటకు చెందిన 508 ఓటర్లకు ప్రత్యేకంగా ఆదే గ్రామంలో నూతన పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు.

నూతన విద్యావిధాన పద్ధతులపై అవగాహన



శిక్షణ కు హాజరైన స్కూల్స్ ప్రిన్సిపాల్స్, టీచర్స్, పరుచూరి నీలిమ తదితరులు

ఉయ్యూరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : శ్రీశ్రీనివాస అక్షరాలయం సీబీఎస్ఈ ఇంగ్లీషు మీడియం స్కూల్ ఆధ్వర్యంలో నూతన విద్యావిధాన పద్ధతులపై అవగాహనకు కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమం నిర్వహించారు. వీపీ సిద్ధార్థ సీబీ ఎస్సీ స్కూల్ ప్రిన్సి పాల్ ఎం. సీతారామయ్య, ఏలూరు సర్ సీఆర్‌రెడ్డి సీబీఎస్ఈ స్కూల్ ప్రిన్సిపాల్ పి.సాయికుమారి, శ్రీశ్రీనివాస సీబీసీఎస్ఈ ప్రిన్సిపాల్ పరుచూరి నీలిమ పాల్గొన్నారు.



పూర్వవిద్యార్థులు అందజేసిన క్రీడాసామగ్రితో హెచ్ఎం విజయ్,

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

వేలేరు హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

హనుమాన్‌జంక్షన్‌రూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : వేలేరు హైస్కూల్ పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం ఆనందోత్సాహాల మధ్య ఉల్లాసకర వాతావరణంలో ఆదివారం నిర్వహించారు. వేలేరు హైస్కూల్‌లో 1990-91 పదవ తరగతి విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులందరూ కలుసుకుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ అప్పటి మారుపేర్లతో పలకరించుకుంటూ అపూర్వ సమ్మేళన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులైన అక్కినేని రాఘవేంద్రరావు, విజయలక్ష్మీ, శోభారాణి, కృష్ణప్రియ, ఉపాధ్యాయేతర సిబ్బంది తలుపుల కోటేశ్వరరావు, వార్డెన్ రామారావు, ఇబ్రహీంలను సాదరంగా సత్కరించారు. హైస్కూల్‌లో క్రీడాభివృద్ధికి రూ.60వేల విలువైన క్రీడాసామాగ్రి, రూ.30వేల విలువైన కుర్చీలు, టేబుళ్లతో పాటు రూ.20వేల ఖర్చుతో హైస్కూల్ భవనానికి రంగులు వేయించారు. పూర్వ విద్యార్థులందరినీ సమీకరించి ఆత్మీయ సమ్మేళనం విజయవంతమవడానికి కృషి చేసిన పోలుకొండ రాంబాబు, డొక్కా శ్రీనివాసరావు, మత్తి రాంబాబు, కొరేలుబాబు, రమేష్, వెంకటేశ్వరరావు, విద్యాధరరావులను తోటి మిత్రులు ఆత్మీయంగా సత్కరించి అభినందించారు.

వాకర్స్ అసోసియేషన్ సేవలు ప్రశంసనీయం



వాకర్స్ అసోసియేషన్ కార్తీక వనసమారాధనలో మాట్లాడుతున్న శ్రీహరి

ఉయ్యూరు, నవంబరు 10 (ఆంధ్రప్రదేశ్) : ఆరోగ్యంతో పాటు ఆహ్లాదం, ఆనందంగా జీవించడానికి వ్యాయామం, నడక తోడ్పడతాయని ఏజీ అండ్ ఎస్‌జీఎస్ కళాశాల కన్వీనర్ తాతినేని శ్రీహరి అన్నారు. కళాశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్తీక వనసమారాధన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులకు నిర్వహించిన వివిధ క్రీడాపోటీల్లో విజేతలకు అసోసియేషన్ జిల్లా గవర్నర్ ఎస్ సుబ్బారావు, నూకల సాంబశివరావుతో కలసి బహుతులు అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు సత్తార్, కార్యదర్శి పూర్ణచంద్రరావు, చోడవరపు బాపిరాజు, భానుప్రకాశ్, సలీమ్, గఫార్, సీతారామయ్య, మేడిశెట్టి మస్తాన్, అంజనేయులు పాల్గొన్నారు.

సీపీఎం బాపులపాడు కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



జంక్షన్‌లో సీపీఎం నేతల ర్యాలీ

హనుమాన్‌జంక్షన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : సీపీఎం బాపులపాడు మండలం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక నూజివీడు రోడ్డులోని సీఐటీయూ కార్యాలయంలో 8వ మండల మహాసభ ఆ పార్టీ మండల నాయకులు అబ్దుల్‌బారి, నల్లి ఆంజనేయులు, కోరం రవి అధ్యక్షతన జరిగింది. నూతన మండల కార్యదర్శిగా తిరిగి బేత శ్రీనివాసరావును మహాసభ ఎన్నుకున్నట్లు అధ్యక్షత వహించిన నల్లి ఆంజనేయులు తెలిపారు. 10 మంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. దీనికి ముందు జంక్షన్‌లోని నాలుగు రోడ్లలో ప్రదర్శన నిర్వహించారు. ప్రజలపై మోపుతున్న విద్యుత్ చార్జీల భారాలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి.లక్ష్మణస్వామి, కంచర్ల రంగారావు, కళ్లం వెంక టేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు తోట సాంబశివరావు పాల్గొన్నారు.

రేడియాలజిస్ట్ కరీంకు సత్కారం



కరీంను సత్కరిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

ఉయ్యూరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : మాక్స్ ఇమేజింగ్ సంస్థ ను ఏర్పాటుచేసి నాణ్యమైన వైద్య పరీక్షలు ఉయ్యూరు పరిసర మం డలాల ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న సీనియర్ రేడియాల జిస్ట్ ఎస్‌కె కరీం అభినందనీయుడని లయన్స్ క్లబ్ జిల్లా క్యాబినెట్ డిప్యూటీ సెక్రటరీ నూకల సాంబశివరావు, అడిషనల్ సెక్రటరీ డాక్టర్ రావులపల్లి సుధాకర్ అన్నారు. అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవం పురస్కరించుకుని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ కరీంను సత్కరించారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE
బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి. ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును స్పాట్ క్యాష్. (100% జెన్యూన్) సంప్ర. సెల్ : 945 945 3338.
AJB-194336

PLOT FOR SALE
VJA, రాజధాని అమరావతి, మంగళగిరి, గన్నవరం బెంజిసర్కిల్‌కి 5 కిమీ, బందరు రోడ్డు, సున్న నూజీవీడు రోడ్డు, కంచికచర్లలో DTCP, APCRDA ప్లాట్స్ చ.గ. 1900/- నుండి 12,900/- ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ప్లాట్స్. సంప్ర.78934 21245
AJB -92

EDUCATION
శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.Com, MBA, MCA, ✆ 99493 08940
AJB-194100

ఆంధ్రా, నాగార్జున యూనివర్శిటీల ద్వారా DEGREE, P.G, MBA, MCA, AUTHORIZED STUDY & EXAM CENTER. డైరెక్ట్ 10th, ఒకే సం.లో ఇంటర్. భవ్య అకాడమి (Since : 2001) : 97053 35678.
AJB-119

పొలం అమ్మకము
మొవ్వ మండలం, పెదసనగల్లు గ్రామంలో మెయిన్ కాలువను ఆనుకొని 5 ఎకరాల 70 సెంట్లు మాగాణి పొలము బోర్ సౌకర్యముతో అమ్మబడును. సంప్ర: 90320 84418
AJB -194121

వరుడు కావలెను
వరుడు కావలెను : వయస్సు 37, OC, నాలుగు సం॥ బాబు ఉన్న వధువుకి ఉద్యోగి లేదా ఆర్థికంగా స్థిరపడిన కులపట్టింపు లేని వరుడు కావలెను. నో బ్రోకర్స్ డైరెక్ట్ : 7287018838
AJG-203709

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ. 290/- కలర్ 30% EXTRA
1 టౌన్ : 99854 09286, పటమట, పెనమలూరు : 99854 11868,
ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733,
గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.
లీగల్ ప్రకటనలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
జన్మదిన, వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఎటువంటి ప్రకటనకైనా ఆంధ్రజ్యోతిని సంప్రదించండి.
అంతిమయాత్ర, వర్ధంతి, జయంతి
క్లాసిఫైడ్స్
పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 01166
పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777,
వన్‌టౌన్, భవానిపురం : 99854 09286, పెనమలూరు : 99854 09240,
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733
గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 09240, 99854 11733, 99854 09286

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234

వనం.. జనం



భవానీ ద్వీపంలో..


మచిలీపట్నం మంగినపూడి బీచ్‌లో..


భవానీద్వీపం రెస్టారెంట్‌లోకి వెళుతూ..




నున్న శివారు మామిడి తోటల్లో..


నున్న మామిడి తోటలో మహిళల సెల్ఫీ


బోటులో భవానీద్వీపానికి వెళుతూ..

కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో ఆదివారం నాడు కార్తీక వన సమారాధనలు విరివిగా జరిగాయి. విజయవాడలోని భవానీ ద్వీపం, నగర శివారులోని నున్న మామిడి తోటల్లో పలు సంఘాలు కుటుంబాలతో వచ్చి సందడి చేశారు. సభ్యులంతా సామూహికంగా వన భోజనాలు చేస్తూ కబుర్లు చెప్పుకొన్నారు. భవానీద్వీపం సందర్శకులతో సందడిగా మారింది. చిన్న పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా ఆటలాడి డ్యాన్సులు చేశారు. కొంత మంది యువతులు ఉయ్యాలలు ఎక్కి ఊగుతూ ఆనందం వ్యక్తం చేశారు. అలాగే మచిలీపట్నంలోని మంగినపూడి సాగరతీరానికి ఉమ్మడి జిల్లాల నుంచి సందర్శకులు తండోపతండాలుగా వచ్చారు. సముద్రంలో పవిత్ర స్నానాలు ఆచరించిన అనంతరం సామూహిక భోజనాలు చేసి సాయంత్రం ఇంటిదారి పట్టారు.

నేడు తుమ్మలపల్లిలో అబుల్ కలాం ఆజాద్ జయంతి


ఎంఎస్ బేగ్‌తో కలిసి ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి ఎన్ఎండీ ఫరూక్

వన్‌టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో సోమవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి, మైనార్టీ దినోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ఆదివారం మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పరిశీలించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య నేతలు, అధికారులు పాల్గొంటున్నందున ఏర్పాట్లు పక్కాగా ఉండాలని మంత్రి సూచించారు. మంత్రి వెంట టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.ఎస్.బేగ్ పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధితో వ్యక్తి మృతి

ఎ.కొండూరు, నవంబర్ 10 (ఆంధ్రజ్యోతి): కిడ్నీ వ్యాధితో వ్యక్తి మృతి చెందిన ఘటన ఎ.కొండూరు చైతన్యనగర్ తండాలో జరిగింది. గ్రామస్తుడు బాణావతు రామ్‌జీ(60) కొన్ని సంవత్సరాలుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. ఇటీవల డయాలసిస్ చేయించుకొంటున్నారు. ఈ క్రమంలో తీవ్ర అస్వస్థతకు గురై విజయవాడలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు.

మిస్సింగ్ కేసులకు ప్రత్యేక టీం

- ఆరుగురితో ఒక బృందం ఏర్పాటు
- టీం హెడ్‌గా ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్

విజయవాడ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఆడుకోవడానికి వెళ్లిన అబ్బాయి తిరిగి రాలేదు. అమ్మ మందలించిందని అమ్మాయి వెళ్లిపోయింది. ఇలా పలు పోలీస్‌స్టేషన్లలో నమోదవుతున్న కేసులివి. కమిషనరేట్ పరిధిలో నమోదవుతున్న మిస్సింగ్ కేసులను ట్రాక్ చేయడానికి ఒక ప్రత్యేక బృందాన్ని పోలీసు కమిషనర్ రాజశేఖర బాబు నియమించారు. ఈ టీంలో మొత్తం ఆరుగురుంటారు. ఇన్‌స్పెక్టర్ పుల్లా చంద్రశేఖర్‌ను హెడ్‌గా నియమించారు. మహిళా ఎస్ఐ హైమావతి సహా ఇద్దరు హెచ్‌సీలు, మరో ఇద్దరు పీసీలుంటారు. ఈ టీం మొత్తం మిస్సింగ్ కేసులపై పనిచేస్తుంది. ఇప్పటి వరకు కమిషనరేట్ పరిధిలో 114 మహిళలు, ఏడుగురు బాలికలను పోలీసులు గుర్తించారు. ఇంకా కొంతమంది ఆచూకీ దొరకాల్సి ఉంది. వాటిని చేధించడానికి ఈ ప్రత్యేకబృందాన్ని నియమించారు.

రిలయన్స్ స్మార్ట్‌లో సిబ్బంది చేతివాటం

- లక్షల విలువైన వస్తువులు అపహరణ

ఉయ్యూరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక రిలయన్స్ స్మార్ట్‌లో సిబ్బంది చేతివాటం ప్రదర్శించి రూ. 12,43,000 విలువైన వస్తువులు కాజేసినట్టు ఫిర్యాదు అందిందని ఉయ్యూరు పట్టణ ఎస్సై విశ్వనాథ్ ఆదివారం తెలిపారు. రిలయన్స్ స్మార్ట్‌లో పనిచేసిన ఈడే హర్షిత, వల్లూరి భావన్, కొడాలి వనరాజు కలిసి పథకం పన్నారు. వనరాజు షాపింగ్ చేసిన వస్తువుల్లో ఈడే హర్షిత కొన్ని వస్తువులకు మాత్రమే బిల్ చేయగా గేట్‌కీపర్ భావన్ పథకం ప్రకారం వనరాజును గేట్ వద్ద సరిగా తనిఖీ చేయకుండా పంపేసినట్టు సీసీ టీవీలో గుర్తించారు. కొంతకాలంగా ఆడిట్‌లో తేడాలు రావడంతో ఈ ముగ్గురు మోసానికి పాల్పడ్డారని భావించినట్టు రిలయన్స్ స్మార్ట్ మేనేజర్ ప్రభాకరరావు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై విశ్వనాథ్ తెలిపారు.

13న విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

ధర్నాచౌక్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో చిత్రలేఖనంపై ఆసక్తి కల్పించేందుకు బాలల దినోత్సవం సందర్భంగా ఈ నెల 13న డ్రాయింగ్ పోటీలను నిర్వహిస్తున్నట్టు డ్రీమ్ యంగ్ అండ్ చిల్డ్రన్స్ ఆర్ట్ అకాడెమీ చైర్మన్ పి. రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంత్ డైమండ్స్, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (స్పా) కళాశాల, డ్రీమ్ అండ్ చిల్డ్రన్స్ ఆర్ట్ అకాడెమీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ పోటీలు స్పా కళాశాల ఆవరణలో జరుగుతాయన్నారు. 1 నుంచి 5వ తరగతి విద్యార్థులు ఏదైనా అంశంపై, 6, 7 తరగతుల వారు ల్యాండ్ అండ్ స్కేప్ అనే అంశం, 8,9,10 విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ, ఇంటర్ వారు ప్రపంచశాంతి, డిగ్రీ విద్యార్థులకు జాతీయ సమగ్రత అనే అంశాలపై పోటీలుంటాయన్నారు. విజేతలకు 17న బహుమతుల ప్రదానోత్సవం జరుగుతుందన్నారు.

మార్క్సిస్టు సిద్ధాంతం ఆచరణకు లెనిన్ కృషి

ధర్నాచౌక్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మార్క్సిస్టు సిద్ధాంతానికి, ఆచరణకు లెనిన్ చేసిన కృషిని పలువురు వక్తలు కొనియాడారు. మెరుగైన సమాజాన్ని నిర్మించగలిగే సిద్ధాంతాన్ని మార్క్స్, ఎంగెల్స్ రూపొందించారన్నారు. దాన్ని ఆచరణలో నిజం చేసిన మొదటి వ్యక్తి లెనిన్ అని పేర్కొన్నారు. రష్యా సోషలిస్టు విప్లవ వార్షికోత్సవం, లెనిన్ శత వర్థంతి సందర్భంగా సోషలిస్ట్ ప్రాక్సిస్ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో సదస్సు ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విప్లవ లక్ష్యాన్ని ఏనాడు విస్మరించకపోవడమే లెనిన్ నిజం ప్రత్యేకత అన్నారు. న్యూ సోషలిస్ట్ ప్రాక్సిస్ నేత ఆర్.రఘు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కేరళకు చెందిన ప్రముఖ ప్రొఫెసర్ బిపిన్ బలరామ్, న్యూ సోషలిస్ట్ ప్రాక్సిస్ నేతలు జయప్రకాష్, ఎస్.సురేష్ పాల్గొన్నారు.



[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న వీఆర్ సిద్ధార్థ పై వంతెన రోడ్డు

ఐదు నెలల్లో అందుబాటులోకి..

- వీఆర్ సిద్ధార్థ పైవంతెన రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం
- నేడు ప్రారంభించనున్న మంత్రి నారాయణ

పెనమలూరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): పంటకాల్వ రోడ్డులోని వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల పైవంతెన రోడ్డును నేడు పురపాలక మంత్రి పొంగూరు నారాయణ ప్రారంభించనున్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో నిర్మాణం ప్రారంభించిన పంటకాల్వ రోడ్డు వీఆర్ పై వంతెన నిర్మాణం పూర్తయినా వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వంతెనపై సౌండ్ బ్యారియర్లు, క్రింది భాగంలో డ్రెయిన్ నిర్మించకపోవడంతో రోడ్డు వేయలేదు. దీనిపై ఆంధ్రజ్యోతి పలు కథనాలను ప్రచురించింది. దీంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ చొరవ తీసుకుని వేగంగా బ్యారియర్లు పూర్తి కావడం, డ్రైన్ నిర్మాణం వేగవంతమవడంతో సిద్ధార్థ అకాడమీ వారు వంతెనపై బీటీ రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేసి వంతెనను ప్రయాణికులకు అందుబాటులోకి తెచ్చారు. రోడ్డు నిర్మాణం పూర్తవడంతో నేడు మంత్రి నారాయణ, బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎమ్మెల్యే బోడె ప్రసాద్, వెస్ట్ ఎమ్మెల్యే సుజనాచౌదరి ప్రారంభోత్సవానికి హాజరు కానున్నారు. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నుంచి పంటకాల్వ రోడ్డులోకి ప్రవేశించి తాడిగడప వందడుగుల రోడ్డును చేరేందుకు ఈ వంతెనే కీలకంగా ఉంది.


ఇంకెన్నాళ్లు..!

ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనం

అధికారంలోకి వచ్చిన వెంటనే...

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వీఆర్ కళాశాల పైవంతెనను అందుబాటులోకి తెస్తామని ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఇచ్చిన హామీ మేరకు సీఆర్డీయే, తాడిగడప మునిసిపల్ అధికారులు, సిద్ధార్థ అకాడమీ వారు పూర్తి సమన్వయంతో వంతెన పనులు, డ్రైన్ల పనులు, సౌండ్ బ్యారియర్ల పనులను అనుకొన్న సమయంలోనే పూర్తి చేయగలిగారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో పూర్తి చేయలేని వంతెన పనులను కూటమి ప్రభుత్వం 5 నెలల్లోనే పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని ఎమ్మెల్యే బోడె పేర్కొన్నారు. వంతెన పనులను ఇంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ఘనత టీడీపీ కూటమి ప్రభుత్వానిదేనని టీడీపీ కానూరు నేత అంగిరేకుల మురళి వ్యాఖ్యానించారు. ఈ వంతెనపై రాకపోకలతో బందరు రోడ్డుపై ప్రయాణ రద్దీ చాలావరకు నియంత్రణలోకి వస్తుందని భావిస్తున్నామన్నారు.

ఇళ్ల స్థలాల సాధనకు లబ్ధిదారులు ముందుకు రావాలి

- 18న సచివాలయాల్లో అర్జీలివ్వాలని పిలుపు
- లబ్ధిదారులకు అండగా ఉండాలని శ్రేణులకు రామకృష్ణ పిలుపు



మొగల్రాజపురం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఇళ్ల స్థలాల సాధన కోసం సీపీఐ చేపట్టిన కార్యక్రమానికి ఇళ్ల లబ్ధిదారులు ముందుకు రావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ పిలుపునిచ్చారు. సీపీఐ పట్టణ, నగర కార్యదర్శుల తో ఆయన ఆదివారం నగరంలో పార్టీ కార్యాలయం నుంచి నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అధ్యక్షతన జూమ్ సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు నివాస స్థలాలిస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చాలన్నారు. లబ్ధిదారుల్లో 90 శాతం దళితులు, గిరిజనులు, మైనార్టీలు, వెనుకబడిన తరగతుల వారున్నారన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వం సెంటు స్థలం, ఇల్లు కట్టుకోవడానికి రూ.లక్ష 80 వేలు మాత్రమే ఇచ్చిందన్నారు. అపుడు వేసిన లే అవుట్‌లు అసంపూర్తిగా ఉన్నాయని, కొన్నిచోట్ల ఇళ్ల నిర్మాణం మధ్యలో ఆగిపోయిందన్నారు. కంకరు, ఇసుక, ఇటుక ఇతర మెటీరియల్స్ ధరలు పెరిగినందున ప్రతి ఇంటి నిర్మాణానికి అదనంగా ఖర్చవుతోందన్నారు. పేదల ఇలాంటి బాధలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు సీపీఐ ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారుల వివరాలు సేకరించాలని సూచించారు. ఆ లబ్ధిదారులతో ఈ నెల 18న సచివాలయాల వద్ద అర్జీలు సమర్పించాలన్నారు. టిడ్కో ఇళ్లకు సంబంధించి కాంట్రాక్టర్లకు అప్పటి వైసీపీ ప్రభుత్వం డబ్బులు చెల్లించకపోవడంతో పనులు పూర్తికాక లబ్ధిదారులకు ఇళ్లు ఇవ్వలేదన్నారు. బ్యాంకులు రుణాలు చెల్లించమని ఒత్తిడి తీసుకొస్తున్నాయన్నారు. ఇలాంటి విషయాలపై, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యుత్ చార్జీలు పెంచడంపై నిరసనలు చేపట్టాలని, సభ్యత్వ నమోదు చేపట్టాలని, పాత సభ్యత్వాలను పునరుద్ధరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నగర, పట్టణ కార్యదర్శులు పాల్గొన్నారు.



డూండీ రాకేశ్, శావల దేవదత్‌ను అభినందిస్తున్న ఎంపీ శివనాథ్

డూండీ, శావలకు ఎంపీ అభినందన

వన్‌టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన డూండీ రాకేష్‌ను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అభినందించారు. గురునానక్ కాలనీ ఎన్టీఆర్ భవన్‌లో ఆదివారం శివనాథ్‌ను డూండీ రాకేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు ఎంపీ శుభాకాంక్షలు అందజేసి అభినందించారు. పార్టీకి మరింతగా సేవలందించి ప్రజల మన్ననలను చూరగొని రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాక్షించారు. కష్టకాలంలో పార్టీని అంటిపెట్టుకుని చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు డూండీ తనవంతు కృషి చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యాపారులను వైసీపీ నేతలు ఇబ్బందులకు గురిచేశారని, వారి సమస్యలను పరిష్కరించేందుకు రాకేష్ పోరాటం చేశారన్నారు. వ్యాపారవర్గాలను ఏకం చేయటంలో రాకేష్ కీలక పాత్ర వహించారని కొనియాడారు. శివనాథ్ రాకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

శావల దేవదత్‌కు శుభాకాంక్షలు

రాష్ట్ర ఆర్గానిక్ ఉత్పత్తుల ధ్రువీకరణల అథారిటీ చైర్మన్‌గా నియమితులైన శావల దేవదత్‌ను ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) శుభాకాంక్షలు తెలిపారు. గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఎంపీని ఆదివారం దేవదత్ మర్యాదపూర్వకంగా కలిశారు. దేవదత్‌కు పుష్ప గుచ్ఛం అందజేసి దుశ్శాలువా కప్పి అభినందించారు. ప్రజలకు మరింత సేవ చేసి మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఎంపీ ఆకాంక్షించారు. తిరువూరు ఇన్‌చార్జిగా ఉంటూ తనకు ఎమ్మెల్యే టిక్కెట్ రాకపోయినా సరే నిరాశపడకుండా క్రమశిక్షణ గల నేతగా పార్టీ గెలుపునకు కృషి చేశారని ఎంపీ కొనియాడారు. దేవదత్ ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు యువత ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి మాదల హరిచరణ్ కిట్టు, టీడీపీ నేతలు అర్జునరావు, నవీన్, హుస్సేన్, సుమీత్, ఉమర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని 104 ఉద్యోగుల ధర్నా

ధర్నాచౌక్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కొవిడ్ సమయంలో వివిధ విపత్తుల సందర్భంగా ప్రజలకు అనేక సేవలందించిన 104 డ్రైవర్లు, డీఈవోల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఏ వెంకటేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ధర్నాచౌక్‌లో 104 ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఆదివారం ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ 104 సర్వీస్‌లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా నిర్వహించాలన్నారు.

అరబిందో యాజమాన్యం చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. తమను ఆప్కాస్‌లో విలీనం చేస్తామని గత వైసీపీ ప్రభుత్వం హామీ ఇచ్చి తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. తమ సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నేతలు ఎం.శ్రీనివాస్, రాజేష్, ఎస్.శ్రీనివాసరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.




పోటీల్లో తలపడుతున్న బాలుర జట్లు

ఉత్కంఠగా వాలీబాల్ పోటీలు

విజయవాడ స్పోర్ట్సు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కృష్ణా స్కూల్‌గేమ్స్ అండర్-19 సెక్రటరీ వీ రవికాంత పర్యవేక్షణలో మొగల్రాజపురంలోని పీబీ సిద్ధార్థ జూనియర్ కళాశాల ఆవరణలో 68 ఏపీ స్టేట్ (అంతర్ జిల్లాల) వాలీబాల్ బాలబాలికల చాంపియన్‌షిప్ పోటీలు వారం రెండోరోజు ఉత్కంఠగా సాగాయి. లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో 3 రోజుల పాటు జరిగే ఈ పోటీలను 8వ డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ కే భానుమూర్తిరాజు పరిశీలించి జట్లను పరిచయం చేసుకున్నారు. బాలుర విభాగంలో విజయనగరంపై విశాఖ, నెల్లూరుపై శ్రీకాకుళం, అనంతపురంపై కడప, కృష్ణాపై తూర్పుగోదావరి జట్లు విజయం సాధించి ముందంజ వేశాయి. ఈ 4 జట్లు సెమీస్‌కు చేరాయి. బాలికల విభాగంలో శ్రీకాకుళంపై పశ్చిమగోదావరి, కడపపై విజయనగరం, అనంతపురంపై గుంటూరు, కృష్ణాపై విశాఖపట్నం విజయం సాధించగా, పశ్చిమగోదావరి, విజయనగరం, గుంటూరు, విశాఖపట్నం సెమీస్‌కు అర్హత సాధించాయి. ప్రిన్సిపాల్ చుండీ వెంకటేశ్వరావు, సిద్ధార్థ అకడమిక్ మెంబర్ వినయ్‌కుమార్, టోర్నీ పరిశీలకులు నాగేశ్వరావు పోటీలను పర్యవేక్షించారు.


1500 మీటర్ల పరుగు పందెంలో పాల్గొంటున్న క్రీడాకారులు

హోరాహోరీగా స్టేట్ హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్

నగరంలోని పటమట బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో రెండు రోజులు నుంచి జరగుతున్న ఏపీ స్టేట్ అండర్-17 హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలో ఉత్కంఠభరితంగా సాగుతున్నాయి. కృష్ణా, శ్రీకాకుళం, విజయనగరం, ప్రకాశం జట్లు ఆదివారం సెమీస్‌కు చేరాయి. ఈ పోటీలను రాష్ట్ర పాఠశాల క్రీడాసమాఖ్య కార్యదర్శి కే భానుమూర్తిరాజు పర్యవేక్షించారు. క్రీడలకు తీసుకువస్తున్న కోచ్‌లు, మేనేజర్లు బాధ్యతగా వ్యవహరించి పోటీలనంతరం వారు ఇళ్లు చేరేవరకు జాగ్రత్త వహించాలని సూచించారు. ఏర్పాట్లను పోటీల కార్యనిర్వాహక కార్యదర్శి ఎల్ దుర్గారావు పర్యవేక్షించారు.

312 పరుగుల ఆధిక్యంలో రైల్వేస్

- సీకే నాయుడు క్రికెట్‌లో తొలి ఇన్నింగ్స్‌లో ఆంధ్ర 303కు ఆలౌట్

విజయవాడ స్పోర్ట్సు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కల్నల్ సీకే నాయుడు క్రికెట్ ట్రోఫీ మ్యాచ్‌లో ఆంధ్ర జట్టు రైల్వేస్‌తో పోరాడి తొలి ఇన్నింగ్స్ 303కు ఆలౌటై ఊపిరి పీల్చుకుంది. మూలపాడు వేదికగా జరుగుతున్న మల్టీడేస్ మ్యాచ్‌లో ఆంధ్ర టీమ్ మూడోరోజు ఆదివారం 179/3 ఓవర్‌నైట్ స్కోర్‌తో ఇన్నింగ్స్ ఆరంభించింది. ఎస్ వెంకట్ రాహుల్ సెంచరీ (111), జీఎస్‌పీ తేజ 61 పరుగులతో రాణించారు. అనంతరం బ్యాట్‌పట్టిన రైల్వేస్ టీమ్ మూడో రోజు ఆట ముగిసేసమయానికి 42 ఓవర్లలో 169/6తో నిలిచింది. అనిస్ యాదవ్ 90 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఆంధ్ర బౌలర్ జీ సుమిత్ 3 వికెట్లతో రాణించాడు. దీంతో రైల్వేస్ టీమ్ 312 పరుగుల ఆధిక్యంలో నిలిచింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆ టీమ్ 446 పరుగుల చేసిన విషయం తెలిసిందే.



స్పోర్ట్స్ అథ్లెటిక్స్ తుది ఫలితాలు

పటమట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): రెండు రోజుల నుంచి జరుగుతున్న జాతీయస్థాయి స్పోర్ట్సు అండ్ గేమ్స్ అథ్లెటిక్స్ తుది ఫలితాలను నిర్వాహకులు తెలిపారు. 1500 మీటర్ల బాలుర వ్యక్తిగత పరుగు పందెంలో సెయింట్ గాబ్రియల్ హైస్కూల్ కాజీపేట విద్యార్థి మహహ్మద్ హబ్లిల్ అలీ (ప్రథమ), ఎన్ఎస్ఎమ్‌కు పబ్లిక్ స్కూల్ విజయవాడ విద్యార్థి జీకీయాన్స్ (ద్వితీయ), సెయింట్ మార్క్స్ బాయ్స్ టౌన్స్ హైస్కూల్ హైదరాబాద్ విద్యార్థి రయాన్ (తృతీయ) స్థానాల్లో నిలిచారు. 800 మీటర్ల వ్యక్తిగత పరుగుపందెంలో సెయింట్ గాబ్రియేల్ విద్యార్థి మహ్మద్ హబ్లిల్ అలీ (ప్రథమ), సెయింట్ మార్క్స్ బాయ్స్ టౌన్ విద్యార్థి రయాన్ (ద్వితీయ), ఎన్ఎస్ఎం స్కూల్ విద్యార్థి పి ప్రభుతేజ (తృతీయ) స్థానం దక్కాయి. షాట్‌పుట్ లో మౌంట్ ఫోర్టు స్కూల్ రేపల్లి విద్యార్థి వెంకట హర్షవర్ధన్ (ప్రథమ), లిటిల్ ఫ్లవర్ స్కూల్ హైదరాబాద్ శౌర్యజహామ్‌కు (ద్వితీయ), సెయింట్ మార్క్స్ టౌన్ స్కూల్ హైదరాబాద్ విద్యార్థి మహ్మద్ హబ్లిల్ అలీ (తృతీయ) స్థానం దక్కాయి. రెట్టించిన ఉత్సాహంతో రెండోరోజు ఆటల పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభను చాటారని పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ రాయప్పరెడ్డి వివరించారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	122,131, 142
చికెన్ విత్ స్కిన్	230
చికెన్ స్కిన్‌లెస్	240

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ.565

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన కె.ప్రసాద శాస్త్రి



కూచిపూడి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.ప్రసాద శాస్త్రి కృష్ణాజిల్లాలోని ఇంటర్మీడియట్ విభాగం నుంచి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. సోమవారం విజయవాడ-ఏ కన్వెన్షన్ హాలులో జరిగే జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ప్రసాద శాస్త్రి అవార్డును అందుకోనున్నారు. కళాశాల ఉత్తమ ఫలితాల సాధనకు ప్రసాదశాస్త్రి చేసిన కృషికి ఈ అవార్డు లభించింది. అధ్యాపకులు, సిబ్బంది ప్రసాద శాస్త్రికి అభినందనలు తెలిపారు.



ఫిల్టర్ పాడైపోయిన మంచినీటి వాటర్ ట్యాంక్

తాగునీటి కష్టాలు

పెదపారుపూడి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : మోపర్రు గ్రామ ప్రజలు పసర్ల నీటిని తాగి ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థుడు బోయిన సాంబశివరావు తెలిపారు. వాటర్ ట్యాంక్ ఫిల్టర్ పాడైపోవటంతో చెరువులో నీరు ఫిల్టర్ కావడం లేదు. దీంతో ఆకుపచ్చరంగుతో పసర్ల నీరు రావడంతో ఆ నీరు తాగి రోగాల పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పచ్చగా వస్తున్న నీటిని ఆయన చూపించారు. రక్షిత నీరందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు సమస్యపై దృష్టిసారించటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు స్పందించివాటర్ ఫిల్టర్‌ను బాగు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. స్వచ్ఛమైన నీటిని అందించి మా ఇబ్బందిని తొలగించాలని గ్రామస్థులు బోయిన సాంబశివరావు కోరారు.

మట్టా ప్రసాద్‌కు సత్కారం

గుడ్లవల్లేరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : వేమవరం కొండాలమ్మను ఆదివారం 10 వేల మంది భక్తులు దర్శించుకున్నారని ఈవో ఆకుల కొండలరావు తెలిపారు. భక్తులు అమ్మవారికి పాల పొంగళ్లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారన్నారు. మచిలీపట్నం అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్‌గా నియమితులైన మట్టా ప్రసాద్ ఆదివారం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ సంప్రదాయం ప్రకారం ప్రసాద్‌ను సన్మానించి అమ్మవారి చిత్రపటాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు అందజేశారు.



మట్టా ప్రసాద్ ను సన్మానిస్తున్న కొండలరావు



మౌంట్ కార్మెల్ (ఆర్‌సీఎం) దేవాలయంలో భక్తుల సందడి

యువత సన్మార్గంలో నడవాలి

గుడివాడ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : యువత సన్మార్గంలో పయనించాలని ఫాదర్ గుజ్జుల మైఖేల్ అన్నారు. ఏలూరురోడ్డులోని మౌంట్ కార్మెల్ (ఆర్‌సీఎం) దేవాలయంలో వేద వ్యాపక ఆదివారాన్ని ఘనంగా నిర్వహించారు. ఫాదర్ మైఖేల్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చెవులతో విని, కన్నులతో చూసిన దానిని మాత్రమే ప్రతి ఒక్కరికి తెలపాలని, ప్రభువు చూపిన మార్గంలో పయనించి తోటి వారికి సహాయపడాలని కోరారు. యువతతో కలిసి అందరు సువార్త ప్రకటించాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. దివ్య బలిపూజ నిర్వహించారు. సహాయ గురువు ఫాదర్ శ్రీకాంత్, కౌన్సిల్ అధ్యక్షులు ఏలేటి విలియం జోషి, సభ్యులు కారే శ్రీనివాసరావు, ఇంటి స్వామిదాసు, రెబ్బా బాలరాజు, వీరాబత్తిన జీవరత్నరాజు, ఉపదేశికులు టి.క్రీస్తురాజు, ఆంతోని, స్వామిదాసు, భాస్కర్, సిస్టర్స్, మరియదళ, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



దరఖాస్తులు స్వీకరించటానికి నిరీక్షిస్తున్న సిబ్బంది

స్పందన కొరవడిన ఓటర్ల నమోదు కార్యక్రమం

కూచిపూడి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): రెండు రోజులపాటు శని, ఆదివారాల్లో నిర్వహించిన ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమానికి స్పందన కొరవడింది. 54 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల నమోదు, చేర్పులు, మార్పులు తదితర అంశాలపై అర్జీలు స్వీకరించేందుకు ఎన్నికల కమిషన్ ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టింది. మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ కొరవడింది. ఎక్కువ కేంద్రాల్లో వీఆర్‌ఏలు, సచివాలయ సిబ్బంది ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. వచ్చే ఏడాది జనవరి నాటికి 18 సంవత్సరాలు నిండే యువత ఓటు హక్కు నమోదు చేసుకోవటానికి ఏర్పా టు చేసిన ప్రత్యేక శిబిరాలు వెలవెలబోయాయి. 54 కేంద్రాల్లో అరకొరగా ఓటు నమోదుకు దరఖాస్తులు వచ్చాయి. మండల స్థాయి అధికారులు, పోలింగ్ కేంద్రాల సిబ్బంది మొక్కుబడిగా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందుకు సంబంధించిన సమాచారం తెలపటానికి సైతం అధికారులు అందుబాటులో లేరు.

మతోన్మాద శక్తులను నియంత్రించాలి

గుడివాడ, నవంబర్10(ఆంధ్రజ్యోతి) : పేట్రేగిపోతున్న మతోన్మాద శక్తులను నియంత్రించాల్సిన ప్రభుత్వాలు మిన్నకుంటున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు ధ్వజమెత్తారు. కామ్రేడ్ సుందరయ్యభవన్‌లోజి.గోపాల్ అధ్యక్షతన సీపీఎం పట్టణ 13వ మహాసభను నిర్వహించారు. మహాసభల జెండాను సీనియర్ వేశపోగు యేషయ్య ఆవిష్కరించారు. లంకా కాళిదాసు చిత్రపటానికి సీనియర్ నాయకులు కె.లక్ష్మణరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని ప్రధాన సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్ లబ్ధిదారులకు తక్షణమే టిడ్కో ఇళ్లు ఇవ్వాలని, ఆటోనగర్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కమిటీ కన్వీనర్లుగా తమ్మిశెట్టి లక్ష్మణరావు, వి.సుధాకర్, చంద్రగిరి శివనాగమల్లేశ్వరరావు, పి.రజినిలను ఎన్నుకున్నారు. జిల్లా మహాసభకు ఆరుగురు ప్రతినిధులను ఎన్నుకున్నారు. నాయకులు టి.లక్ష్మణరావు, రేపాని కొండ, పి.రజిని, బి.అరుణ, పల్లపు ప్రభుదాసు, పల్లపు వీరమ్మ, సురేంద్ర, ఆలూరి విజయకుమార్, బత్తుల నాగరాజు, మూడెడ్ల నారాయణ, బండి శ్రీను, బోయిన శివకుమారి, బి.శ్రీనివాసరావు, టి.ప్రకాశరావు, కె.సురేష్ బాబు పాల్గొన్నారు.



రైల్వే స్టేషన్ వద్ద..



ఫ్లై ఓవర్ బ్రిడ్జి పైన..



బస్టాండ్ వద్ద..



మొండి గోడలతో ఉన్న భవనం

షెల్టర్ ఉన్నా.. ఆశ్రయమేదీ..

●అమలుకు నోచుకోని సుప్రీంకోర్టు ఆదేశాలు ●ప్రభుత్వం కార్యాలయాలు, దుకాణాల అరుగులే ఆవాస కేంద్రాలు

ఆంధ్రజ్యోతి - గుడివాడ : ఎక్కడి వారో తెలియదు... ఎవరైనా ఉన్నారో లేదో కూడా తెలియదు... కొందరు మతిస్థిమితం కోల్పోయి ఉంటే.. మరికొందరు ముసలివాళ్లు కావడంతో వదిలేయబడినవారు. ఎందరో అభాగ్యులు, బిక్షగాళ్ళు.... వారికి ఉండేందుకు జాగా లేదు. పట్టణంలోని దుకాణాలు, కార్యాలయాల అరుగులే వీరికి ఆశ్రయాన్ని కలిగిస్తున్నాయి. ఎండ, వాన, చలి ఏ కాలమైనా వీరు ఆయా ప్రాంతాల్లో కానవస్తారు. ఎవరైనా కనికరించి ముద్ద పెడితే తినడం లేదంటే కడుపులోకి కాళ్ళు ముడుచుకుని పడుకుంటారు. ఇది వారి దైన్యమైన జీవనం.

పట్టణ ప్రాంతాల్లో ఇళ్లు లేని నిరుపేదలకు ఆశ్రయం కల్పించాలని 2017లో సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో టీడీపీ హయాంలో పట్టణంలోని మందపాడులోని మున్సిపల్ రిజర్వు స్థలంలోని చిన్నపాటి రేకుల షెడ్డులో తాత్కాలిక ఆవాసాన్ని ఏర్పాటు చేశారు. తాత్కాలిక ఆవాస కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అప్పటి టీడీపీ శాశ్వతంగా అర్బన్ నైట్ షెల్టర్ నిర్మాణానికి మెప్మా ద్వారా 2017-18లో రూ.40 లక్షల నిధులను కేటాయించింది. ఇంతలోనే ఎన్నికలు రావడం, ప్రభుత్వం మారడంతో మళ్ళీ శిబిరం కథ మొదటికి వచ్చింది. అధికారంలోకి వచ్చిన వైసీపీ పట్టించుకున్న దాఖలాలు లేవు. ఎట్టకేలకు రెండున్నరేళ్లకు నిధులు విడుదల కావడంతో భవన నిర్మాణాన్ని ప్రారంభించారు. అది కాస్తా నత్తనడకన సాగుతుంది. గుడివాడ పట్టణంలో రాత్రయితే ముఖ్యంగా రైల్వే స్టేషన్, బస్టాండ్ పరిసరాలు, ప్రధాన రహదారుల వెంబడి ఉన్న దుకాణ స ముదాయాల అరుగులు, ఎంపీడీవో కార్యాలయం వద్ద అరుగుల మీద అనాథలు, నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులు, మతిస్థిమితం లేని వారు ఎక్కువగా కనిపిస్తారు. ఎప్పుడు ప్రజాప్రతినిధులు, అధికారులు తిరుగాడే ప్రాంతాలైన వీరి కంటికి అనాధలు కనిపించరు.

చిన్నపాటి రేకుల షెడ్డులో ఏర్పాటు చేసిన తాత్కాలిక నైట్ షెల్టర్‌తో ఉపయోగం లేదు. ఇక్కడ కేవలం వృద్ధులకు మాత్రమే ఆశ్రయం కల్పిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ షెల్టర్‌లో అనాధలు, వృద్ధులు, అభాగ్యులతో పాటు వివిధ పనుల నిమిత్తం వచ్చే వారికి అవసరమైతే రాత్రి బస ఏర్పాటు చేయాలి. నిర్దిష్ట సమయాల్లో వచ్చే వారికి భోజనం ఏర్పాటు చేయాలి. కానీ గుడివాడలో అమలైన దాఖలాలు లేవు. ఎవరైనా దాతలు భోజన వసతి కల్పిస్తే వృద్ధులకు భోజనం ఉండటం లేదు.

సుప్రీం కోర్టు ఆదేశాలిచ్చి 7 ఏళ్ళు కావస్తున్నా శాశ్వత భవన నిర్మాణం పూర్తి చేయడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారు. జిల్లా అధికారులైన స్పందించి తక్షణ చర్యలు చేపడితే నిర్మాణం పూర్తై అందుబాటులోకి వస్తుందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

కష్టపడే నేతలకు సముచిత గౌరవం

తోట్లవల్లూరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : పార్టీ కోసం కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తలకు సీఎం నారా చంద్రబాబునాయుడు తగిన గుర్తింపు నిచ్చి సముచిత స్థానం కల్పిస్తారని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితుడైన వీరంకి వెంకట గురుమూర్తిని ఆదివారం తోట్లవల్లూరులో ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు దండమూడి చౌదరి, బొడ్డపాడు సర్పంచ్ శివశంకర్, చింతపల్లి వెంకటేశ్వరరావు, నెక్కలపూడి మురళీ తదితర నాయకులు గురుమూర్తిని అభినందించారు.

పెదపారుపూడి: రాష్ట్ర గౌడ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన వీరంకి వెంకట గురుమూర్తిని పామర్రు నియోజకవర్గ గౌడ సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. కాగితం లక్ష్మీనారాయణ, నాగ సురేష్ దేవర శ్రీనివాసరావు,బాబురావు, గోపాలకృష్ణ, నారాయణరావు,శివకుమార్ ఆదివారం ఆయన్ని ఇంటి వద్ద కలిసి అభినందించి, శాలువాలతో సత్కరించారు.



అభినందనలు తెలుపుతున్న ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా

ఘనంగా కోటి దీపోత్సవం

కూచిపూడి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : కార్తీక మాస సందర్భాన్ని పురస్కరించుకుని మొవ్వ పాలెం గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామివారి దేవస్థానం నందు కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని భక్తులు వైభవంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని దీపాలంకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



కోటి దీపాలంకరణలో పాల్గొన్న భక్తులు

మండలంలో విచ్చలవిడిగా బెల్టుషాపులు

నందివాడ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : బెల్టుషాపులు పెడితే బెండు తీస్తామన్నంటున్న సీఎం చంద్రబాబు హెచ్చరికను సైతం బేఖాతరు మండలంలో విచ్చలవిడిగా మద్యం బెల్టు షాపులు పెట్టారు. ప్రభుత్వం మండలంలో నాలుగు షాపులకు అనుమతులు ఇస్తే ఒక్కొక్క గ్రామంలోనే నాలుగు, ఐదుగురు పోటీ పడి మరీ బెల్టుషాపులు పెట్టి మద్యం అమ్ముతున్నారని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు బెల్టుషాపులపై దాడులు చేస్తున్నా, గ్రామాల్లో ఏదో ఒక మూల మద్యం అమ్మకాలు బెల్టు షాపుల ద్వారా చేస్తున్నారు. వైన్ షాపుల్లో క్వార్టర్ మద్యం రూ.49 ఉంటే, గ్రామాల్లో బెల్టుషాపు యజమానులు క్వార్టర్ మద్యం రూ.150కు అమ్ముతున్నారని మందుబాబులు కొందరు తెలిపారు. మద్యం బెల్టుషాపులు పెరిగిపోవడంతో గ్రామాల్లోని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైన్ షాప్‌లో పని చేసే వ్యక్తులే బాటిల్స్ తీసుకువచ్చి గ్రామాల్లో బెల్టు షాపులు పెట్టి తమ వారి చేత మద్యం అమ్మకాలు జరుపుతున్నారని గ్రామస్థులు చెప్పారు. మండల సమావేశంలో సైతం బెల్టు షాపుల విషయమై ప్రజాప్రతినిధులు ప్రస్తావించి, అధికారుల దృష్టికి తీసుకువచ్చినా వాటికి అడ్డుకట్ట వేసిన దాఖలాలు లేవు. ఎస్పీ గంగాధరరావు తక్షణం స్పందించి గ్రామాల్లో బెల్టుషాపులు నిరోధించాలని ప్రజలు కోరుతున్నారు. నందివాడ ఎక్సైజ్ ఎస్సై ఆశాలతను వివరణ కోరగా, తన పరిధిలో నందివాడ, పెదపారుపూడి మండలాలు ఉన్నాయని, సిబ్బందితో బృందాలు ఏర్పాటు చేసి బెల్టుషాపులను అరికడతామన్నారు. ఇప్పటికే బెల్టుషాపుల నిర్వాహకులపపై కేసులు నమోదు చేశామన్నారు.

పద్మశాలీయ సంఘం 29వ వార్షికోత్సవం



పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న పద్మశాలీ సంఘ ప్రతినిధులు

కూచిపూడి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): పద్మశాలీయ సంఘం 29వ వార్షికోత్సవం కూచిపూడిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. సత్యనారాయణ స్వామికి, భావనరుషి దామోదరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొవ్వ, చల్లపల్లి, ఘంటసాల మండలాలకు చెందిన పద్మశాలీయ సామాజిక వర్గ కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్తీక వనసమారాధన కార్యక్రమంలో పాల్గొని సహపంక్తి భోజనాలు చేశారు. సంఘం ప్రతినిధులు కొండవీటి అమర బాలేశ్వరరావు, కొండవీటి విజయలక్ష్మి, చెరకు శ్రీనివాసరావు, కాటూరి శ్రీకాంత్, కొతవరపు సుబ్బారావు, తుమ్మా ఈశ్వరరావు, బండారు రవి, మునగాల వెంకట దుర్గారావు, అధిక సంఖ్యలో మహిళలు , చిన్నారులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

గుడ్లవల్లేరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : లయన్స్ సేవా భవన్‌లో ఆదివారం మధుమేహ వైద్యశిబిరం నిర్వహించారు. గుడివాడకు చెందిన ప్రముఖ డాక్టర్ గవిర్నేని రజని ఉచిత వైద్యసేవలందించారు. 160 మంది రోగులకు బీపీ, రక్త పరీక్షలను స్థానిక పీహెచ్‌సీ సిబ్బంది నిర్వహించారు. రోగులకు 15 రోజులకు సరిపడా మందులను ఉచితంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. శిబిరానికి డాక్టర్ నర్రా గంగాధరరావు(వెస్టిండీస్), వల్లభనేని రామకృష్ణ(యుఎస్‌ఏ), కొసరాజు బాపయ్య చౌదరి ఆర్థిక వితరణ చేశారు. క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ, ప్రముఖులు చాపరాల రాజేశ్వరరావు, సూరపనేని పరంధామయ్య, వైసీపీసీ ప్రసాద్, పెంటపాటి విశ్వేశ్వరరావు, మెడికల్ మురళి తదితరులు పాల్గొన్నారు.



రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ గవిర్నేని రజని

తెలుగు భాషకు మణిమకుటం బ్రౌన్



అప్పినేడు పోతురాజును సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

గుడివాడ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : ఆంగ్లేయుడు అయినప్పటికీ కొలువురీత్యా రాష్ట్రానికి విచ్చేసిన చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ తెలుగుభాషాభివృద్ధికి చేసిన కృషి మరువలేనిదని విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు వంగిపురపు రాఘవాచారి అన్నారు. లక్ష్మీనగర్ కాలనీలోని తెలుగు సారస్వత గ్రంథాలయంలో బ్రౌన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రముఖ కవి అప్పినేడు పోతురాజుకు సీపీ బ్రౌన్ సాహితీ స్ఫూర్తి పురస్కారం-2024ను అందజేసి ఘనంగా సత్కరించారు. కోగంటి చెన్ను గాంధీబాబు, సమితి సమన్వయకర్త డి.ఆర్.బి ప్రసాద్, తెలుగు ఉపాధ్యాయులు మాధవరావు, ఎన్‌జీవోస్ అసోసియేషన్ తాలుకా యూనిట్ అధ్యక్షుడు షేక్ ఫరీద్‌భాషా, ఇవోపీఆర్డీ వంగా శ్రీనివాస్(వంశీ), సాహితీవేత్తలు, తెలుగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE
» బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి. ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును స్పాట్ క్యాష్. (100% జెన్యూన్) సంప్ర. సెల్ : 945 945 3338.
AJB-194336

పొలం అమ్మకము
» మొవ్వ మండలం, పెదసనగల్లు గ్రామంలో మెయిన్ కాలువను ఆనుకొని 5 ఎకరాల 70 సెంట్లు మాగాణి పొలము బోరు సౌకర్యముతో అమ్మబడును. సంప్ర: 90320 84418
AJB -194121

PLOT FOR SALE
» VJA, రాజధాని అమరావతి, మంగళగిరి, గన్నవరం బెంజిసర్కిల్‌కి 5 కిమీ, బందరు రోడ్డు, నున్న నూజివీడు రోడ్డు, కంచికచర్లలో DTCP, APCRDA ప్లాట్స్ చ.గ 1900/- నుండి 12,900/- ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ప్లాట్స్. సంప్ర.78934 21245
AJB -92

వరుడు కావలెను
» వరుడు కావలెను : వయస్సు 37, OC, నాలుగు సం॥ బాబు ఉన్న వధువుకి ఉద్యోగి లేదా ఆర్థికంగా స్థిరపడిన కులపట్టింపు లేని వరుడు కావలెను. నో బ్రోకర్స్ డైరెక్ట్ : 7287018838
AJG-203709

EDUCATION
» శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.Com, MBA, MCA, ✆ 99493 08940
AJB-194100

» ఆంధ్రా, నాగార్జున యూనివర్శిటీల ద్వారా DEGREE, P.G, MBA, MCA, AUTHORIZED STUDY & EXAM CENTER. డైరెక్ట్ 10th, ఒకే సం.లో ఇంటర్. భవ్య అకాడమి (Since : 2001) : 97053 35678.
AJB-119

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించబడు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ॥ 220/- కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331.
మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464
తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.
లీగల్ ప్రకటనలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
ఎటువంటి ప్రకటనకైనా ఆంధ్రజ్యోతిని సంప్రదించండి.
జన్మదిన, వార్షికోత్సవ శుభాకాంక్షలు
అంతిమయాత్ర, వర్ధంతి, జయంతి
క్లాసిఫైడ్స్
పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 01166
మచిలీపట్నం, పెడన : 99854 11610, చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 09737, 99854 11610

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234

బ్రాయిలర్ ధరలు



అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	122, 131, 142
చికెన్ విత్ స్కిన్	230
చికెన్ స్కిన్‌లెస్	240

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.565



బాబాప్రసాద్‌ను పరామర్శిస్తున్న బుద్ధప్రసాద్

బాబాప్రసాద్‌కు ప్రముఖుల పరామర్శ

మచిలీపట్నం టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : సతీవియోగానికి గురైన మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్‌ను ఆదివారం పలువురు ప్రముఖులు పరామర్శించారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, కొనకళ్ల బుల్లయ్య, హసీంబేగ్, కమిషనర్ బాపిరాజు తదితరులు బాబా ప్రసా ద్‌ను పరామర్శించారు. శ్రీదేవి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.



రెండోరోజు నిరాహార దీక్షలో పాల్గొన్న అఖిలపక్ష రైతు సంఘాల నేతలు

దాళ్వాకు నీరివ్వాలని రెండోరోజూ దీక్ష

బంటుమిల్లి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): రెండు పంటలకు నీరు ఇస్తామని ఎన్నికల ముందు చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల రైతు సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులను కోరారు. బంటుమిల్లి ప్రధాన కాల్వ కింద దాళ్వా పంటకు నీరివ్వాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష రైతు సంఘం నాయకుల ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష ఆదివారం రెండో రోజుకు చేరుకుంది.

రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి తీర ప్రాంత మండలాలకు దాళ్వా సాగుకు అనుమతి ఇవ్వకపోతే భూములు చౌడుబారి రైతులు నష్ట పోతారన్నారు. ప్రభుత్వం బంటుమిల్లి ప్రధాన కాల్వకు దాళ్వాకు నీరు ఇస్తున్నట్లు ప్రకటించే వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని హెచ్చరించారు. రైతు సంఘం నాయకులు సుజ్ఞానం జనార్దనరావు రెండో రోజు దీక్షలను ప్రారంభించారు. బంటుమిల్లి ఎంపీపీ వెలివెల చినబాబు, జనసేన నాయకులు బత్తిన హరిరామ్, చర్ల నవీన్ కృష్ణ, కనపర్తి వెంకటేశ్వరరావు, సుజ్ఞానం మ హేష్, సతీష్, ముత్యాల నాగేశ్వరరావు, గౌరిశెట్టి నాగేశ్వరరావు, మలిశెట్టి శివరామప్రసాద్, అజయ్ ఘోష్, మా జేటి శివశ్రీనివాసరావు, గౌరిశెట్టి వెంకటేశ్వరరావు, బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల రైతులు పాల్గొన్నారు.

క్షేత్రయ్య కళాశాల ప్రిన్సిపాల్ కె.ప్రసాదశాస్త్రికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



కూచిపూడి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.ప్రసాదశాస్త్రి కృష్ణాజిల్లాలోని ఇంటర్మీడియట్ విభాగం నుంచి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. సోమవారం విజయవాడ-ఏ కన్వెన్షన్ హాలులో జరిగే జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ప్రసాద శాస్త్రి అవార్డును అందుకోనున్నారు. కళాశాల ఉత్తమ ఫలితాల సాధనకు ప్రసాదశాస్త్రి చేసిన కృషికి ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా అధ్యాపకులు, సిబ్బంది ప్రసాద శాస్త్రికి అభినందనలు తెలిపారు.



మంగినపూడి బీచ్‌లో స్నానాలాచరిస్తున్న భక్తుల రక్షణలో పోలీసులు



హంసలదీవి బీచ్‌లో పుణ్యస్నానాలాచరిస్తున్న భక్తులు



మొవ్వపాలెంలో కోటి దీపోత్సవంలో పాల్గొన్న భక్తులు

మంగినపూడి బీచ్‌కు పోటెత్తిన భక్తులు

మచిలీపట్నం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : కార్తీక మాసం సందర్భంగా మంగినపూడి బీచ్‌కు భక్తులు పోటెత్తారు. కార్తీకమాసం, రెండో ఆదివారం సెలవురోజు కావడంతో వివిధ జిల్లాల నుంచి భక్తులు, యాత్రికులు బీచ్‌వద్దకు వచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. సముద్రుడికి, దేవతలకు, పితృదేవులకు పూజలుచేసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. మంగినపూడి బీచ్‌రోడ్‌లోని ఇంజనీరింగ్ కళాశాల నుంచి బీచ్ వరకు ఉన్న సరుగుడు తోటల్లో, బీచ్ పరిసరప్రాంతాల వద్ద కార్తీక వనభోజనాల సందడి నెలకొంది. కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి వచ్చిన భక్తులు బీచ్‌లో ఉల్లాసంగా గడిపారు. మహిళలు పూజలు చేయడంతో బీచ్ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది పిల్లల కేరింతలతో బీచ్‌లో ఆహ్లాదవాతావరణం నెలకొంది. బీచ్ సమీపంలోని దత్తరామేశ్వరంలోని 12 నూతులలో భక్తులు పుణ్యస్నానాలు చేసి, ఉసిరి చెట్టు కింద దీపారాధనలు చేసి రామేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ మంగినపూడి బీచ్‌కు వస్తూనే ఉన్నారు. బీచ్‌వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా మెరైన్ ఎస్సై చంద్రబోస్, ఏఎస్సై మురళీకృష్ణ, పోలీసు సిబ్బంది ఎప్పటికపుడు ప్రజలకు జాగ్రత్తలు చెప్పి బం దోబస్తును పర్యవేక్షించారు.

హంసలదీవి బీచ్‌లో

కోడూరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : కార్తీక మాస సందర్భంగా హంసలదీవి బీచ్‌లో పెద్ద సంఖ్యలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ఆదివారం, కార్తీకమాసం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి అనేక వాహనాలలో భక్తులు కుటుంబ సమేతంగా విచ్చేసి పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం హంసలదీవిలోని రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దర్శించుకుని తిరుగు ప్రయాణమయ్యారు. బీచ్ వద్ద మెరైన్ సీఐ సురేష్ రెడ్డి తమ సిబ్బంది, భక్తులకు అవగాహన కల్పించారు.

• కార్తీక దీపారాధనలు



మోదుమూడిలో ముగిసిన సప్తసప్తాహం

అవనిగడ్డ రూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : అశ్వారావుపాలెం కోదండ రామాలయంలో సెప్టెంబరు 22న ప్రారంభించిన అఖండ హరినామ సప్తసప్తాహం కార్యక్రమాలు ఆదివారంతో ముగిశాయి. అర్చకులు సనకా లక్ష్మణస్వామి ఆధ్వర్యంలో పూజలు చేశారు. ఆలయ ధర్మకర్తలు, గ్రామస్థుల సహకారంతో మూడు వేల మందికి అన్నదానం నిర్వహించారు. మోదుమూడి ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో స్వామివారికి పూజలు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

వైభవంగా కోటి దీపోత్సవం

కూచిపూడి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : కార్తీక మాస సందర్భాన్ని పురస్కరించుకుని మొవ్వపాలెం గ్రామంలోని ప్రసిద్ధ భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి దేవస్థానం నందు కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని భక్తులు వైభవంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని దీపాలంకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి.



హనుమాన్ చాలీసా పారాయణం

నాగాయలంక, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : కార్తీక మాసాన్ని పురస్కరించుకుని రేమాలవారిపాలెం శివారు పేర్లవానిలంక రామాలయంలో ఆదివారం దివిసీమ భక్త సమాజం 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ చేశారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు పాల్గొన్నారు. దాతల విరాళాలతో అన్న సమారాధన నిర్వహించారు.



కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న 104 ఉద్యోగులు

ఉద్యోగ భద్రత కల్పించాలి

మచిలీపట్నం టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : ఉద్యోగ భద్రత కల్పించాలంటూ 104 ఉద్యోగులు ఆదివారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని 104 ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు అర్జా మురళీకృష్ణ డిమాండ్ చేశారు. 104 సేవలను పిహెచ్‌సీల ద్వారా నిర్వహించాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ ఇఎస్ఐ సౌకర్యాలు యాజమాన్యం వాటా ద్వారానే చెల్లించాలన్నారు. జీవో 107 ప్రకారం వేతనాలు చెల్లించాలని, బకాయిలు విడుదల చేయాలని కోరారు. వి.ఫణికుమార్, కె. కోమలి, సీఐటీయూ నాయకుడు బి.సుబ్రహ్మణ్యం, ఎల్ఐసీ ఉద్యోగుల సంఘ నాయకుడు జి. కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఓటర్ల జాబితాను నోటీసుబోర్డులో పెడుతున్న తహసీల్దార్ అనిల్‌కుమార్

సాగునీటి ఓటర్ల ముసాయిదా జాబితా

పెడన, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : సాగునీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల ముసాయిదా జాబితాను తహసీల్దార్ కూనపరెడ్డి అనిల్‌కుమార్ ఆదివారం విడుదల చేశారు. మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలకు నోటిఫై అయిన ఓటర్లు 10,200 మంది ఉన్నారన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాను తమ కార్యాలయంతో పాటు మండలంలోని అన్ని పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులలో ఉంచడం జరిగిందన్నారు. ఇరిగేషన్ శాఖ ఇచ్చిన సర్వే నెంబర్ల ఆధారంగా ఓటర్ల జాబితాను రూపొందించామన్నారు. ఈ జాబితాలో అభ్యంతరాలుంటే తమకు తెలియచేయాలన్నారు. అభ్యంతరాలను 11, 12 తేదీల్లో స్వీకరిస్తామన్నారు. ఇన్‌చార్జి ఆర్ఐ విజయలక్ష్మి, వీఆర్వోలు మధు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



రహదారి పక్కన వ్యర్థాలను తొలగిస్తున్న పంచాయతీ కార్యదర్శి శేషగిరిరావు

రోడ్డు పక్కన వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు

కోడూరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): కోడూరు నరసింహాపురం, కోడూరు - అవనిగడ్డ ప్రధాన రహదారుల పక్కన వ్యర్థాలు, చెత్త వేస్తే చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి బండే శేషగిరిరావు అన్నారు. రహదారి పక్కన వ్యర్థాలను ఎక్స్‌కవేటర్‌తో ఆదివారం తొలగించారు. హోటల్ యజమానులు, షాపుల వారు వ్యర్థాలను పంచాయతీ చెత్త బళ్లలోనే వేయాలని కోరారు. పాత గృహాలను కూల్చిన వారు కూడా సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాలను కోడూరు డంపింగ్ యార్డులోకి తరలించాలని కోరారు. ఎంపీటీసీ సభ్యుడు తిమ్మన నాంచారయ్య, బడే గంగాధర్‌రావు, వార్డు సభ్యులు వెన్నా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



రైతులతో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్

తక్కువ ధరకు ధాన్యం కొంటున్నారని ఎమ్మెల్యే కాగితకు మల్లవోలు రైతుల మొర

గూడూరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : రైసుమిల్లర్లు ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే తక్కువ ధరకు ధాన్యం కొంటున్నారని పలువురు రైతులు ఆదివారం ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లారు. మల్లవోలు గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్‌ను రైతులు కలిశారు. మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు కోరారు. స్పందించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ కలెక్టర్‌తో ఫోనులో మాట్లాడగా సోమవారం నుంచి మండలంలో ధాన్యం కొనుగోలు చేస్తామని కలెక్టర్ తెలిపారు. పోతన స్వామి, బాసంశెట్టి శ్రీను, కూనపరెడ్డి పాండు, మురాల నాని, బత్తిన వీరబాబు, బుజ్జి, రైతులు ఉన్నారు.



మేడిశెట్టి యోగేశ్వరరావును సత్కరిస్తున్న భారత్ కల్చరల్ అకాడమీ ప్రతినిధులు

కవి యోగేశ్వరరావుకు సత్కారం

మచిలీపట్నం టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ కవి మేడిశెట్టి యోగేశ్వరరావును భారత్ కల్చరల్ అకాడమీ, తెలుగు టెలివిజన్ రచయితల సంఘం ప్రతినిధులు ఆదివారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఘనంగా సత్కరించారు. అకాడమీ ప్రతినిధులు నిర్వహించిన కవితల పోటీల్లో మా ఊరికి ఒకసారి వెళ్లొచ్చాను అనే కవితకు యోగేశ్వరరావుకు బహుమతి లభించింది. రచయితల సంఘం అధ్యక్షుడు నాగబాల సురేష్‌కుమార్, కార్యదర్శి వెంకటస్వామినాయుడు, సినీ గేయరచయితలు మౌనశ్రీ మల్లిక్, వెనిగళ్ల రాంబాబు, సినీనటుడు చిత్తరంజన్ ఘనంగా సత్కరించారు.

గూడూరులో దీపోత్సవం 13న

గూడూరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : కార్తీకమాసం సందర్భంగా గూడూరు మాధవస్వామి దేవస్థానంలో ఈనెల 13న దీపోత్సవం నిర్వహించనున్నట్టు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కలపటపు నవరంగ్‌కిషన్, ఆలయ అర్చకుడు గంజాం సీతారామాచార్యులు తెలిపారు. 13న సాయంత్రం 5.30 గంటలకు విష్వక్సేన పూజ, పుణ్యాహం, 6 గంటలకు క్షీరాబ్ది ద్వాదశి వ్రతపూజ, మాధవ స్వామి ఉత్సవమూర్తులకు అర్చన, దీపాలు వెలిగించుట, ఊంజల్ సేవ, నీరాజన మంత్రపుష్పం, వేదపఠనం జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఓటు నమోదు దరఖాస్తుల స్వీకారం

నాగాయలంక, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్ర త్యేక ఓటర్ల నమోదు మండలంలోని 49 పోలింగ్ బూత్‌లలో పోలింగ్ అధికారులు నిర్వహించారు. నాగాయలంకలోని పోలింగ్ బూత్‌లను తహసీల్దార్ ఎం.హరనాథ్ బాబు పరిశీలించారు.



పాపారావును సత్కరిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

పాపారావుకు బుద్ధప్రసాద్ శుభాకాంక్షలు

అవనిగడ్డ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన మత్స్యకార నేత, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు చిలకలపూడి పాపారావుకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఎమ్మెల్యే బుద్ధప్రసాద్‌ను చిలకలపూడి పాపారావు మర్యాదపూర్వకంగా కలువగా ఆయన అభినందించారు. జనసేన పార్టీ అభివృద్ధికి, సర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికి పాపారావు చేసిన కృషికి ఫలితంగా జనసేన పార్టీ తరపున ఆయనకు పదవి రావటం అభినందనీయమని బుద్ధప్రసాద్ అన్నారు.



మట్టి ఖర్చులకు నగదు అందజేస్తున్న నాయకులు

ప్రమాదవశాత్తూ కాల్వలో పడి వివాహిత మృతి

కోడూరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తూ కాల్వలో పడి వివాహిత మృతి చెందిన సంఘటన కోడూరు ఒకటో వార్డులో ఆదివారం జరిగింది. రజక మహిళ రమణబట్టలు ఉతకటానికి దిగిన సమయంలో ఫిట్స్ రావటంతో కాల్వలో పడి మృతి చెందింది. రమణ కు టుంబానికి మట్టి ఖర్చులు నిమిత్తం దాతలు రూ.11,500 అందజేశారు. మాజీ ఎంపీటీసీ సభ్యు డు బడే వీరబాబు, గ్రామపంచాయతీ కార్యదర్శి బండే శేషగిరిరావు, మారుబోయిన ప్రసాద్ (మెకానిక్ ప్రసాద్), బీజేపీ నాయకులు కొండవీటి రామకృష్ణ, ప్రముఖ వ్యాపారస్థులు అర్జా మహేశ్వరరావు, రైతు ఇంకొల్లు అశోక్ మహారాజ్, తాపీ మేస్త్రీ బొర్రా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హైందవ శంఖారావాన్ని జయప్రదం చేయండి

పెడన, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : హైందవ శంఖారావం సభకు హిందువులంతా తరలివచ్చి జయప్రదం చేయాలని హిందూ బంధువుల ఐక్యవేదిక పిలుపునిచ్చింది. విఘ్నేశ్వర ప్రార్థన మందిరంలో హిందూ బం ధువుల ఐక్యవేదిక సమావేశం ఆదివారం జరిగింది. 2025 జనవరి 5వ తేదీన విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో విజయ వాడలో హైందవ శంఖారావం జరుగుతుందని ఐక్యవేదిక తెలిపింది. ప్రచార కరపత్రాలను సమావేశంలో ఆవిష్కరించారు. కోటి, చిన్ని కృష్ణ, రాము, శంకర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

పన్ను బకాయిలు చెల్లించండి

మచిలీపట్నం టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : నగర పాలక సంస్థకు ఆస్తిపన్ను, ఇంటి పన్ను, నీటి చార్జీలు ఈనెలాఖరులోగా చెల్లించకపోతే కరెంటు కనెక్షన్లు తొలగిస్తామని మునిసిపల్ కమిషనర్ బాపిరాజు హెచ్చరించారు. బకాయిదారులు వెంటనే పన్నులు చెల్లించాలని సూచించారు.

టీడీపీ విస్తృత స్థాయి సమావేశం నేడు

నాగాయలంక, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండల టీడీపీ విస్తృత స్థాయి సమావేశం సోమవారం సాయంత్రం బండ్రెడ్డి వెంకటేశ్వరరావు రైసు మిల్లు వద్ద జరుగుతుందని మండల టీడీపీ అధ్యక్షుడు మెండు లక్ష్మణరావు తెలిపారు. ముఖ్యఅతిథిగా నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు పాల్గొంటారన్నారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE
» బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి. ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును స్పాట్ క్యాష్. (100% జెన్యూన్) సంప్ర. సెల్ : 945 945 3338.
AJB-194336

పొలం అమ్మకము
» మొవ్వ మండలం, పెదసనగల్లు గ్రామంలో మెయిన్ కాలువను ఆనుకొని 5 ఎకరాల 70 సెంట్లు మాగాణి పొలము బోరు సౌకర్యముతో అమ్మబడును. సంప్ర: 90320 84418
AJB -194121

PLOT FOR SALE
» VJA, రాజధాని అమరావతి, మంగళగిరి, గన్నవరం బెంజిసర్కిల్‌కి 5 కిమీ, బందరు రోడ్డు, నున్న మాజీవీడు రోడ్డు, కంకిపాడులో DTCP, APCRDA ప్లాట్స్ చ.గ 1900/- నుండి 12,900/- ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ప్లాట్స్. సంప్ర. 78934 21245
AJB -92

వరుడు కావలెను
» వరుడు కావలెను : వయస్సు 37, OC, నాలుగు సం॥ బాబు ఉన్న వధువుకి ఉద్యోగి లేదా ఆర్థికంగా స్థిరపడిన కులపట్టింపు లేని వరుడు కావలెను. నో బ్రోకర్స్ డైరెక్ట్ : 7287018838
AJG-203709

EDUCATION
» శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.Com, MBA, MCA, ✆ 99493 08940
AJB-194100
» ఆంధ్రా, నాగార్జున యూనివర్శిటీల ద్వారా DEGREE, P.G, MBA, MCA, AUTHORIZED STUDY & EXAM CENTER. డైరెక్టు 10th, ఒకే సం.లో ఇంటర్. భవ్య అకాడమి (Since : 2001) : 97053 35678.
AJB-119

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, దట్ల వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించబడు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ॥ 220/-
కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464, తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.
లీగల్ ప్రకటనలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
జన్మదిన, వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఎటువంటి ప్రకటనకైనా ఆంధ్రజ్యోతిని సంప్రదించండి.
అంతిమయాత్ర, వర్ధంతి, జయంతి
క్లాసిఫైడ్స్
పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 01166
మచిలీపట్నం, పెడన : 99854 11610, చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 11610, 99854 11331

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234